1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health Best for Readers THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 271 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 09 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/–ఒంగోలు

VOLUME : 02 ISSUE : 271 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 09 September 2025 PAGES : 8 PRICE : 3/-

## నేనూ మూడు భాషలు నేర్చుకున్నా.. నూతన జాతీయ విద్యావిధానానికి లోకేశ్ మద్దతు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 08)

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమర్థించారు. 'ఇండియా టుడే సౌత్ కాన్క్లేవ్ 2025'లో మాట్లాడుతూ తన అభిప్రాయాలను పంచుకున్నారు. నూతన జాతీయ విద్యావిధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ ఎక్కడా హిందీ తప్పనిసరి అని చెప్పలేదని అన్నారు. 'నేను దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాను. మాతృభాషలో –మిగతా 2లో

## సీఎం చంద్రబాబు సమక్షంలో అంతర్జాతీయ ఆర్థిక సంస్థతో జీవీఎంసీ కీలక ఒప్పందం

**విశాఖ అభివృద్ధికి అంతర్జాతీయ ఆర్థిక సంస్థ రుణం**

**స్మార్ట్ వైజాగ్‌కు మరో ముందడుగు**

**రూ.498 కోట్ల భారీ రుణం**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 08)

విశాఖపట్నం అభివృద్ధి ప్రస్థానంలో ఒక చారిత్రాత్మక ముందడుగు పడింది. నగర మౌలిక వసతుల కల్పన కోసం విశాఖ మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ) తన సొంత ఆర్థిక పటిష్టతతో ఏకంగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి భారీ రుణం సాధించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సోమవారం నాడు జీవీఎంసీ, ఐఎఫ్‌సీ ప్రతినిధులు ఈ కీలక రుణ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా నగర పాలక సంస్థలు ఆర్థికంగా స్వయంప్రతిపత్తి సాధించే దిశగా జీవీఎంసీ దేశానికే ఒక కొత్త మార్గాన్ని చూపింది. 2



## రష్యా చమురు కొనుగోళ్లపై రెండోదశ ఆంక్షలు సిద్ధం: ట్రంప్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 08)

రష్యా కు వ్యతిరేకంగా రెండోదశ ఆంక్షలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలకు వీటి సెగ తగలొచ్చని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. రష్యా ఉక్రెయిన్ పై అతిపెద్ద దాడి చేసిన తర్వాత ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఈ దాడిలో ఉక్రెయిన్ ప్రభుత్వ కాంప్లెక్స్‌ను మాస్కో దళాలు ధ్వంసం చేశాయి. ఈసందర్భంగా శ్వేతసౌధంలో జరిగిన సమావేశంలో విలేకర్లు మాట్లాడుతూ రష్యా లేదా చమురు కొనుగోలు దేశాలపై చర్యలు తీసుకొంటారా..? అని ప్రశ్నించారు. దానికి ఆయన అవును అని సమాధానం ఇచ్చారు.



రష్యా–ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగడంపై అమెరికా ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తి ఆయన వ్యాఖ్యల్లో కనిపిస్తోంది. తాజాగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ తాము రష్యా –మిగతా 2లో

## రాష్ట్రంలో యూరియా కొరత లేదు... వైసీపీ విష ప్రచారం నమ్మొద్దు

**రైతుల్లో కృత్రిమ భయాందోళనలు సృష్టించి లబ్ధి పొందే ప్రయత్నమని ఆరోపణ**

**తాము 7 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని వెల్లడి**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 08)

రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని ఆయన మండిపడ్డారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే వైసీపీ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.



**యూరియా కొరత లేదు.. లెక్కలు ఇవిగో!**

యూరియా విషయంలో వాస్తవాలను వక్రీకరించి, లేని కొరతను –మిగతా 2లో

## ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి

**ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం**

**ఎరువులపై ఏలూరులో మంత్రి నాదెండ్ల సమీక్ష**

**కొరత లేదు... వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 08)

రాష్ట్రంలో ఎరువులను అక్రమంగా నిల్వ చేస్తూ, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాంటి అక్రమార్కులపై సాధారణ 6ఏ కేసులు కాకుండా, నేరుగా పీడీ యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్) కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు.

జిల్లాలో యూరియా కొరత ఉందంటూ వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా కథనాలు, రాజకీయ ప్రత్యర్థుల దుష్ప్రచారం కారణంగా రైతులు ఆందోళనకు గురై అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేస్తున్నారని, దీనివల్లే అక్కడక్కడా తాత్కాలిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ సీజన్‌లో జిల్లాకు 33,762 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటికే 32,757 మెట్రిక్ టన్నులు సరఫరా –మిగతా 2లో

## సరిహద్దుల్లో మెరుపు దాడులకు సిద్ధం .. ఏంటీ భైరవ యూనిట్?



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 08)

ఊహకందని రీతిలో మెరుపువేగంతో స్పందిస్తూ.. శత్రువును చావుదెబ్బతీసే సుశిక్షిత బలగాలు భారత సైన్యంలో ఏర్పాటవుతున్నాయి. సంఖ్యాపరంగా ఇవి చిన్నగా ఉంటాయి.. వీటి శక్తి మాత్రం అపారం. శరవేగం, ఆధునిక పరిజ్ఞానం, శక్తిమంతమైన ఆయుధాలే వీటి బలం. 'భైరవ్' పేరిట తేలికపాటి కమాండో బెటాలియన్ల మొదటి బ్యాచ్ ఏర్పాటు ప్రక్రియను భారత సైన్యం ప్రారంభించింది. అక్టోబరు 31 లోపల ఐదు బెటాలియన్లు సిద్ధమయ్యే అవకాశం ఉంది. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి మన సైనిక పోరాట సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా ఇది పెద్ద ముందడుగు.

**ఏమిటీ భైరవ్ యూనిట్?**

భారత సైన్యంలో 415 పదాతిదళ బెటాలియన్లు ఉన్నాయి. ఒక్కో బెటాలియన్‌లో సుమారు వెయ్యి మంది సైనికులు ఉంటారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న భైరవ్ యూనిట్‌లో 250 మంది సుశిక్షిత జవాన్లు, 7–8 మంది అధికారులు ఉంటారు. సంఖ్యాపరంగా చిన్నగా ఉన్నప్పటికీ ఈ కొత్త బెటాలియన్ చాలా శక్తిమంతంగా ఉంటుంది. పోరాట సామర్థ్యంపరంగా భారత సైన్యంలోని ప్రత్యేక బలగాలకు, సంప్రదాయ పదాతిదళాల –మిగతా 2లో

## ప్రజలు మోసపోవడం ఇక ఆగిపోతుంది... వైసీపీపై అశోక్ బాబు ఫైర్

**వైసీపీ ప్రభుత్వం నిధులు ఖర్చు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శ**

**నిధుల్లో 84 శాతం పులివెందులకే మళ్లించారని సంచలన ఆరోపణలు**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 08)

రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుపై వస్తున్న ఆరోపణలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. 15 ఏళ్లలో చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదంటూ సాక్షి పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అవాస్తవమని, ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు మండిపడ్డారు. సోమవారం నాడు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల స్థాపన, వాటికి చేసిన వ్యయంపై బహిరంగ చర్చకు రావాలని వైసీపీ అధినేత జగన్ కు సవాల్ విసిరారు. చంద్రబాబు హయాంలోనే –మిగతా 2లో





## ఒక మూగ బాలికను రక్షించలేకపోయింది ఈ ప్రభుత్వం!

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 08)

ఇది రాక్షస ప్రభుత్వమా అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు విశాఖపట్నంలో మతిస్థిమితం లేని 13 ఏళ్ల మూగ బాలికపై ఇద్దరు బాలురు అత్యాచారం చేయడం –మిగతా 2లో

## మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ చేసిందేమిటి?

**జగన్ హయాంలో వైద్య విద్యను భ్రష్టు పట్టించారని ఆరోపణ**

**పీపీపీ పద్ధతిలో కాలేజీల అభివృద్ధిలో తప్పేమీ లేదని స్పష్టీకరణ**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 08)

ఐదేళ్ల వైసీపీ పాలనలో మచిలీపట్నం మెడికల్ కాలేజీ అభివృద్ధికి ముఖ్యమంత్రిగా జగన్ చేసిందేమిటి?" అని రాష్ట్ర ఆదాయం, పన్నుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధికి, ఆస్తుల అమ్మకానికి మధ్య తేడా తెలియని స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మచిలీపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, మెడికల్ కాలేజీలపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ వైద్య విద్య రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. –మిగతా 2లో



# నేనూ మూడు భాషలు నేర్చుకున్నా.. నూతన జాతీయ విద్యావిధానానికి లోకేశ్ మద్దతు

బోధనపై దృష్టిపెట్టాలని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక భారతీయుడిగా మాతృభాష ప్రాధాన్యం నాకు తెలుసు. అలాగే హిందీ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలుసు' అని వ్యాఖ్యానించారు. తన సొంత అనుభవాన్ని లోకేశ్ వివరిస్తూ తాను కూడా మూడు భాషలు నేర్చుకున్నానని వెల్లడించారు. 'నేను మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థిని. నా కుమారుడు కూడా అదే పని చేస్తున్నారు. ఇవాళ పిల్లలు ఐదు భాషలు నేర్చుకుంటున్నారు. జర్మన్, జపనీస్ ఇలా ఎన్నో భాషలు ఉన్నాయి. అవి నేర్చుకుంటే ఆ దేశాల్లో పని చేయడానికి వీలవుతుంది' అని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది భాషలు నేర్చుకోవాలా? అని ప్రశ్నించగా 'ఎందుకు నేర్చుకోకూడదు? ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో ఒడియా, తమిళ్, కన్నడ మాధ్యమాల్లో బోధించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. పిల్లలు తాము కోరుకునే భాష నేర్చుకోవాలి. రాజకీయ నిర్ణయాల ఆధారంగా అది జరగకూడదు' అని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమితో తెలుగుదేశం పొత్తు 2029 తర్వాత కూడా కొనసాగుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీనాయకత్వాన్ని విశ్వసిస్తూ ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతిస్తామని చెప్పారు. ఇండియా కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డి తెలుగు వ్యక్తి కదా అని లోకేశ్‌ను ప్రశ్నించగా.. 'భారత్ ఫస్ట్' అనే నినాదంతో తమ పార్టీ ముందుకుసాగుతోందని బదులిచ్చారు.

# సీఎం చంద్రబాబు సమక్షంలో అంతర్జాతీయ ఆర్థిక సంస్థతో జీవీఎంసీ కీలక ఒప్పందం

### ప్రాజెక్టు వివరాలు, ప్రయోజనాలు

విశాఖలోని మధురవాడ జోన్-2లో అత్యాధునిక మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఈ రుణం ఉపయోగించనున్నారు. మొత్తం రూ.553 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు ఐఎఫ్‌సీ రూ.498 కోట్లను రుణంగా అందిస్తోంది. మిగిలిన మొత్తంలో రూ.45.64 కోట్లను అమృత్ 2.0 పథకం కింద, మరో రూ.9.36 కోట్లను జీవీఎంసీ తన సొంత నిధుల నుంచి భరించనుంది. విశేషమేమిటంటే, ఈ రుణాన్ని జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల నుంచే 15 ఏళ్లలో తిరిగి చెల్లించనుంది. దీనికి 8.15 శాతం ఫ్లోటింగ్ వడ్డీ రేటు వర్తిస్తుంది.రాబోయే 30 ఏళ్ల జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా 100 శాతం భూగర్భ డ్రైనేజీ నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్, లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రాన్ని నిర్మించనున్నారు. శుద్ధి చేసిన నీటిని పునర్వినియోగం, రీసైక్లింగ్ చేస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతంలో అంటువ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉంటాయి. పర్యావరణ పరిరక్షణకు, వరద నీటి నిర్వహణకు ఇది ఎంతగానో దోహదపడుతుంది.

### రైతుల సమస్యలపై సీఎం దృష్టి

ఈ కీలక ఒప్పందం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్రంలోని రైతాంగ సమస్యలు, ఇతర పాలనాపరమైన అంశాలపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులను కఠినంగా ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని, మరో 10 రోజుల్లో అదనంగా 23,592 మెట్రిక్ టన్నులు రానుందని అధికారులు తెలిపారు.

అదేవిధంగా, ఉల్లి రైతులు నష్టపోకుండా క్వింటాలుకు కనీస ధర రూ.1200 తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తురకపాలెం గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. కర్నూలు జిల్లా కోడుమూరులో పురుగుమందు డబ్బాతో ఆత్మహత్య నాటకమాడిన వారిపై విచారణ జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రష్యా చమురు కొనుగోళ్లపై రెండోదశ ఆంక్షలు సిద్ధం: ట్రంప్

నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై రెండోవిడత ఆంక్షలు విధించడానికి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. రష్యా ఆర్థికవ్యవస్థ కుప్పకూలితేనే పుతిన్ చర్చల దారిలోకి వస్తారని వ్యాఖ్యానించారు.

### వసూలు చేసిన టారిఫ్ సొమ్ములు వెనక్కి ఇస్తుందా..?

ఇక అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యేక అధికారాలను వాడి దేశాలపై పన్నులు విధించడం చట్ట విరుద్ధం అని అమెరికా ఫెడరల్ కోర్టు ఇటీవలే పేర్కొంది. దీనిపై ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే అక్కడ కూడా న్యాయమూర్తులు ఈ తీర్పును సమర్థిస్తే.. టారిఫ్‌ల రూపంలో వసూలుచేసిన సొమ్ములు వెనక్కి ఇచ్చేస్తారా..? అనే ప్రశ్న ఎదురైంది. దీనిపై ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ స్పందించారు.

కరేబియన్ సముద్రంపై యుద్ధమేఘాలు.. వెనుజువెలా ఆక్రమణకు అమెరికా సిద్ధం..!

"మేము దాదాపు సగానికి పైగా టారిఫ్ సొమ్ములను తిరిగి ఇచ్చేయాల్సి వస్తుంది. ఇది ఖజానాపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. న్యాయస్థానం చెబితే మేము చేసి తీరాల్సిందే. కాకపోతే సుప్రీంకోర్టులో మేమే గెలుస్తాం" అని స్కాట్ విశ్వాసం వ్యక్తంచేశారు. 1977 అంతర్జాతీయ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ కింద ట్రంప్‌నకు భారీ టారిఫ్‌లు విధించే అధికారం లేదని ఫెడరల్ కోర్టు తీర్పును ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. ట్రంప్ కార్యవర్గానికి అప్పీల్ చేసుకొనేందుకు సమయం ఇస్తూ.. అక్టోబర్ 14వ తేదీ వరకు ఈ ఆదేశాలను నిలిపివేసింది. ఈనేపథ్యంలో ట్రంప్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించి తమ వాదనలు వినాల్సిందిగా కోరింది.

అమెరికా కొత్త టారిఫ్‌లు అమల్లోకి వచ్చిన నాటినుంచి కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం 70 బిలియన్ డాలర్లను వసూలుచేసింది. ఈ ఏడాది వసూలైన మొత్తం 180 బిలియన్ డాలర్లలో సగం కంటే ఇది తక్కువ. తాజాగా సుప్రీంకోర్టులో కేసు 2026 సంవత్సరం మధ్య వరకు కొనసాగి ప్రతికూల తీర్పు వస్తే.. అమెరికా ప్రభుత్వం

## మొదటి పేజీ తరువాయి

చెల్లించాల్సిన మొత్తం 750 బిలియన్ డాలర్ల నుంచి 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ అంచనా వేశారు. ఇది అమెరికా ఆర్థిక పరిస్థితిని ఇబ్బంది పెడుతుందని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు... వైసీపీ విష ప్రచారం నమ్మొద్దు

సృష్టిస్తున్నారని పార్థసారథి ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకు తగ్గట్టుగానే ఎరువుల సరఫరాలో పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. "జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారు. కానీ మేము ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చాం. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశాం. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుంది. వాస్తవాలు ఇలా ఉంటే, కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన ఎరువులన్నీ అందుబాటులో ఉన్నాయని భరోసా ఇచ్చారు.

### వ్యవసాయాన్ని నాశనం చేసింది మీరు కాదా?

గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని పార్థసారథి నిప్పులు చెరిగారు. "రైతు బాంధవులం అని చెప్పుకునే మీరు, ధాన్యం కొనుగోలు చేసి నెలల తరబడి డబ్బులు చెల్లించలేదు. మీరు ఎగ్గొట్టిన రూ.1,624 కోట్ల ధాన్యం బకాయిలను, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చెల్లించింది. మీరు 42 లక్షల టన్నుల ధాన్యం కొంటే, మేము 68 లక్షల టన్నులు కొని, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. ఇదే మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఆయన పేర్కొన్నారు.

మామిడి, పొగాకు, కోకో, ఉల్లి వంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైతే, తమ ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుని రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్, ఆ ప్రాంత రైతుల జీవనాధారమైన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని రద్దు చేసి వారిని నిండా ముంచారని విమర్శించారు.

### సాగునీటిపై చర్చకు సిద్ధమా?

సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని మంత్రి ఆరోపించారు. "పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేసి, ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేని స్థితికి తీసుకొచ్చారు. కానీ చంద్రబాబు 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నారు. మేము గతంలో నీటిపారుదల రంగానికి రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తే, మీరు కేవలం రూ.30 వేల కోట్లతో సరిపెట్టారు. కనీసం కాలువల మరమ్మతులు కూడా చేయలేదు. ఇప్పుడు మేం 2024-29 మధ్య సాగునీటి రంగానికి లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు.

దమ్ముంటే వ్యవసాయం, సాగునీటి రంగాలపై చర్చకు రావాలని వైసీపీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపిందని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని పార్థసారథి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మంత్రులందరికీ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారని ఆయన తెలిపారు.

# ఎరువులు అక్రమంగా నిల్వచేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయండి

చేశామని, మరో రెండు రోజుల్లో అదనంగా 2,200 టన్నులు అందుబాటులోకి వస్తాయని గణాంకాలతో సహా తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అధికంగానే ఎరువులను అందించామని గుర్తుచేశారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తూ, యూరియా కొరతపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతు సంక్షేమంపై వైఎస్‌ఆర్‌సీపీకి చిత్తశుద్ధి ఉంటే, వారి హయాంలో కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.1674 కోట్ల బకాయిలను ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆ బకాయిలన్నీ చెల్లించి రైతులను ఆదుకుందని తెలిపారు.

ఎరువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 29 చెక్‌పోస్టుల వద్ద నిఘాను మరింత పటిష్టం చేయాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే 12 కేసులు నమోదు చేశామని, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలను బలోపేతం చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, జిల్లావ్యాప్తంగా 530 పంపిణీ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఎరువులు అందిస్తున్నామని భరోసా ఇచ్చారు. మండల స్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, సమస్యల పరిష్కారం కోసం అధికారుల ఫోన్ నంబర్లను రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని, కొందరు కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. కాగా, ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

# సరిహద్దుల్లో మెరుపు దాడులకు సిద్ధం .. ఏంటీ భైరవ యూనిట్?

మధ్య ఉన్న అంతరాన్ని ఇది పూరిస్తుంది. సాధారణ పదాతిదళ బెటాలియన్లు చేపట్టలేని.. అదే సమయంలో ప్రత్యేక బలగాల అవసరం లేని ఆపరేషన్లను భైరవ్ యూనిట్లు చేపడతాయి. దీనివల్ల ప్రత్యేక బలగాలు.. రిస్కు అధికంగా ఉన్న, శత్రు భూభాగంలోకి రహస్యంగా లోతుగా చొచ్చుకెళ్లాల్సిన ఆపరేషన్లపైనే దృష్టిసారించడానికి వీలవుతుంది.

### కఠోర శిక్షణ.. మెరుగైన సాధన సంపత్తి..

భైరవ్ బెటాలియన్లు శక్తిమంతమైన యూనిట్లు. భిన్న భౌగోళిక పరిస్థితుల్లో వేగవంతమైన, అత్యంత ప్రభావశీల ఆపరేషన్లు చేపట్టగలిగేలా వీటి కూర్పు, శిక్షణ ఉంటాయి. ఈ దళాల వద్ద ఆధునిక తేలికపాటి ఆయుధాలు, నిఘా సాధనాలు, డ్రోన్లు, ఇతరత్రా స్మార్ట్ పరిజ్ఞానం అందుబాటులో ఉంటాయి.

ఈ బలగాలకు ఆయా రెజిమెంటల్ సెంటర్లలో తొలుత 2-3 నెలల శిక్షణ ఉంటుంది. తదుపరి దశలో.. ఈ కమాండోలు విధులు నిర్వర్తించే భౌగోళిక ప్రదేశానికి సంబంధించిన శిక్షణను సంబంధిత ప్రత్యేక బలగాల యూనిట్‌లో అందిస్తారు.

ఇలా రెండంచెల శిక్షణ వల్ల ఆ బలగాలకు అత్యంత కచ్చితత్వంతో శత్రువుపై దాడులు చేయడం, రాత్రివేళ సైనిక ఆపరేషన్లు, డ్రోన్ల వినియోగం, చొరబాట్ల నిరోధం వంటి కార్యకలాపాల్లో నైపుణ్యం సమకూరుతుంది.

### వస్తున్నాయి.. రుద్ర, శక్తిబాణ్‌లు

భైరవ్ కమాండో యూనిట్లతోపాటు అన్ని విభాగాలతో కూడిన సమీకృత రుద్ర బ్రిగేడ్లు, శక్తిబాణ్ శతఘ్ని రెజిమెంట్లను సైన్యం ఏర్పాటు చేస్తోంది. ఈ శతఘ్ని రెజిమెంట్ వద్ద నిఘా వేయగల, అత్యంత కచ్చితత్వంతో దాడులు చేయగల లాయిటరింగ్ ఆయుధాలు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు కలిగిన దివ్యాస్త్ర విభాగాలు కూడా ఉంటాయి.

పదాతి దళ బెటాలియన్లలో ప్రత్యేక డ్రోన్ ప్లటూన్లు కూడా సిద్ధం కానున్నాయి. తద్వారా నెట్‌వర్క్ ఆధారిత యుద్ధానికి, మానవరహిత వ్యవస్థల అనుసంధానానికి వీలుకలుగుతుంది.

### పాక్, చైనాలపై గురి

మొదట ఏర్పాటు చేసే ఐదు భైరవ్ యూనిట్లలో మూడింటిని సైన్యంలోని ఉత్తర విభాగం పరిధిలో మోహరిస్తారు. పాకిస్థాన్‌తో ఉన్న నియంత్రణ రేఖ, చైనా వెంబడి ఉన్న వాస్తవాధీన రేఖలో కొంత భాగం పరిరక్షణ బాధ్యత ఉత్తర విభాగంపైనే ఉంది.

ఈ విభాగంలోని 14వ కోర్ (లేహ్), 15వ కోర్ (శ్రీనగర్), 16వ కోర్ (నగ్రోటా)ల పరిధిలో ఒక్కో భైరవ్ బెటాలియన్ చొప్పున ఏర్పాటు కానున్నాయి. మిగతా రెండు బెటాలియన్లను వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాల్లో మోహరించనున్నారు. ఒకటి.. పాకిస్థాన్ వెంబడి ఉన్న ఎడారి ప్రాంతంలో, రెండోదాన్ని చైనా వెంబడి ఉన్న పర్వత ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నారు. ఇలా భౌగోళికంగా భిన్న ప్రదేశాల్లో ఈ బెటాలియన్లను ఏర్పాటు చేయడం వల్ల అధిక రిస్కు కలిగిన చోట్ల సత్వర స్పందనకు వీలు కలుగుతుంది. దశలవారీగా 23 భైరవ్ బెటాలియన్లను ఏర్పాటు చేయాలని సైన్యం భావిస్తోంది. దీనికోసం కొత్తగా సైనికుల రిక్రూట్‌మెంట్ అవసరంలేదు. ప్రస్తుతం సైన్యంలో ఉన్న పదాతి దళ బెటాలియన్ల నుంచే వీరిని సర్దుబాటు చేస్తారు. ఫలితంగా సైన్యం.. తన బలగాన్ని పెంచుకోవాల్సిన అవసరం లేకుండానే పోరాట సామర్థ్యాన్ని పటిష్ఠం చేసుకోవడానికి వీలవుతుంది.

# ప్రజలు మోసపోవడం ఇక ఆగిపోతుంది... వైసీపీపై అశోక్ బాబు ఫైర్

వైద్యరంగానికి పటిష్టమైన పునాదులు పడ్డాయని అశోక్ బాబు గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 27 మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయని, 2014-19 మధ్య కాలంలోనే 6 ప్రైవేట్, 5 ప్రభుత్వ రంగంలో కలిపి మొత్తం 11 కొత్త కాలేజీలు ప్రారంభమయ్యాయని ఆయన వివరించారు. "మెడికల్ కాలేజీ అంటే కేవలం బోర్డు తగిలించడం కాదు. దానికి అనుబంధంగా ఆసుపత్రులు, పడకలు, ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతులు కల్పించాలి. ఈ కనీస అవగాహన కూడా వైసీపీ నేతలకు లేదు," అని ఆయన ఎద్దేవా చేశారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేయగా, వాటి అంచనా వ్యయం రూ.8,480 కోట్లు అని అశోక్ బాబు తెలిపారు. ఇందులో కేంద్రం ఇప్పటికే రూ.975 కోట్లు విడుదల చేసినా, జగన్ ప్రభుత్వం కేవలం రూ.465 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని ఆరోపించారు. మొత్తం ఖర్చు చేసిన రూ.1,451 కోట్లలో 84 శాతం నిధులను కేవలం పులివెందుల కాలేజీకే మళ్లించారని, మిగతా కాలేజీలను అసంపూర్తిగా వదిలేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. సరైన ఫ్యాకల్టీ లేని కారణంగా మార్కాపురం, ఆదోని, మదనపల్లె, పాడేరు వంటి కాలేజీలను మెడికల్ కౌన్సిల్ తిరస్కరించిందని అన్నారు."రాళ్లు వేసి, బోర్డులు పెట్టి ప్రజలను మోసం చేయడం వైసీపీకి అలవాటుగా మారింది. జగన్ నాడు కొత్తగా ఏ ప్రాజెక్టు చేపట్టకుండా, టీడీపీ ప్రారంభించిన పనులకే తన పేరు పెట్టుకుని ప్రచారం చేసుకున్నారు" అని అశోక్ బాబు ధ్వజమెత్తారు. జగన్ పాలనలో ఆరోగ్య రంగం పూర్తిగా అవినీతి, అబద్ధాలతో నిండిపోయిందని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయని, వైసీపీ విష ప్రచారాలను ప్రజలు ఇక నమ్మరని ఆయన స్పష్టం చేశారు.

# మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ చేసిందేమిటి?

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మచిలీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించిన మిగిలిన పనులను పూర్తి చేశామని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తుంటే, దానిపై కూడా వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. "పీపీపీ పద్ధతిలో కాలేజీలను అభివృద్ధి చేస్తే తప్పేంటి?" అని ఆయన నిలదీశారు.అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందని మంత్రి మండిపడ్డారు. తమ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు. మెడికల్ కాలేజీల అంశంపై వాస్తవాలతో చర్చించేందుకు వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారా? అంటూ మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.

# ఒక మూగ బాలికను రక్షించలేకపోయింది ఈ ప్రభుత్వం!

తీవ్ర కలకలం రేపింది. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై వైసీపీ మహిళా నేత రోజా తీవ్రంగా స్పందించారు. "ఒక మూగ బాలికను కూడా రక్షించలేని ఈ ప్రభుత్వం ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే. ఇది మంచి ప్రభుత్వమా? రాక్షస ప్రభుత్వమా చంద్రబాబు గారూ? విశాఖపట్నం సీతమ్మధారలో మూగ బాలికపై ఇద్దరు అత్యాచారానికి పాల్పడడం మీ అసమర్థ పాలనకు నిదర్శం కాదా?" అంటూ రోజా తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.




# జిల్లాలో లబ్ధిదారులందరికీ అధునాతన రైస్ కార్డులు అందజేయాలి

## ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 8)**

జిల్లాలో లబ్ధిదారులందరికీ అధునాతన రైస్ కార్డులు అందజేయాలని ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్‌గౌడ్ పౌర సరఫరాల అధికారులకు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్ ఈపాస్ మిషన్‌ను రైస్ డీలర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 4 లక్షల 71 వేల 3 వందల 82 మంది లబ్ధిదారులకు కొత్త అధునాతన రైస్ కార్డులను అందజేయుటకు 1123 ఈపాస్ మిషన్లు సరఫరా చేయబడ్డాయని ఆయన తెలిపారు. ఈపాస్ మిషన్ల ద్వారా ఈ నెల 15వ తేదీ నుండి అధునాతన రైస్ కార్డులను సిబ్బంది లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఈ కేవైసీ అనంతరం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అధునాతన రైస్ కార్డులు అందజేయుటలో ప్రజా ప్రతినిధుల సహకారం పొందాలని ఆయన పౌర సరఫరా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అమీర్ భాష, వారి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం




## 11న బాపట్ల జిల్లాలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 8)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీశాఖ మంత్రి కె పవన్ కళ్యాణ్ ఈనెల 11వ తేదీన బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. (తరువాయి 4లో...)

# జిల్లాలో యూరియా లోటు లేదు



### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 8)

జిల్లాలో యూరియా లోటు లేదనే విషయాన్ని రైతులకు అర్థం అయ్యేలా తెలియ చేయడంతో పాటు, మోతాదుకు మించి ఎరువులు వినియోగం వలన వచ్చే అనర్థాల గూర్చి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కలిగించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలసి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓలు, తహసిల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులతో ర్చువల్ గా సమావేశమై యూరియా వినియోగం, సరఫరా, స్వామిత్వ, హౌసింగ్, ఉపాధిహామీ పనుల పురోగతి, వాటర్ మేనేజ్మెంట్, డాక్యుమెంట్స్ అప్ లోడింగ్, సీజనల్ డిసీజెస్ తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా లోటు లేదనే విషయాన్ని రైతులకు అర్థం అయ్యేలా తెలియజేయుటకు అలాగే ఎరువుల వినియోగంపై రేపటి నుండి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో అవుట్ రీచ్ ప్రోగ్రాం ను నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమాల నిర్వహణకు గాను గ్రామ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలో వ్యవసాయ శాఖ, రెవెన్యు, పోలీసు, ఉద్యాన శాఖ, ఆదర్శ రైతులతో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 9వ తేదీన గ్రామ స్థాయిలో, 10వ తేదీన మండల స్థాయిలో, 11వ తేదీన డివిజన్ స్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి జిల్లాలో యూరియా లోటు లేదనే విషయాన్ని రైతులకు అర్థం అయ్యేలా తెలియ చేయడంతో పాటు మోతాదుకు మించి ఎరువులు వినియోగం వలన వచ్చే అనర్థాల గూర్చి తెలియచేయాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. జిల్లాలో యూరియా పంపిణీ ప్రణాళిక రూపొందించాలని, దాని ప్రకారం యూరియా పంపిణీ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. యూరియా కోసం జిల్లాలో ఎక్కడా పెద్ద క్యూలైన్ ఉంది అనేది రాకూడదన్నారు. యూరియా పంపిణీలో మండల అధికారులు 100 శాతం జాగ్రత్తగా, పద్ధతిగా, సీరియస్ గా పని చేయాలన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని, యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదనే విషయాని రైతులకు క్షేత్ర స్థాయిలో స్పష్టంగా అర్థమయ్యేలా తెలియచేయాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువుల పంపిణీలో జిల్లాలో ఎక్కడా ఎటువంటి సమస్యలు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలు రాకుండా వ్యవసాయాధికారులు పటిష్టమైన ప్రణాళికతో పనిచేయాలన్నారు. వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి, మమేకమవ్వాలన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగం వలన వచ్చే అనర్థాలను రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎరువుల ధరలు, సాగు ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో, రైతులకు నానో యూరియా ఒక ప్రత్యామ్నాయంగా నిలుస్తోందన్న విషయాన్ని తెలియచేసి, నానో యూరియా వినియోగం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియచేసి నానో యూరియా ను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏడీఏలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆర్ఎస్కేల వారీగా పంట నమోదు వివరాలు సేకరించి అందులో యూరియా వేయు పంటలకు ఎంత విస్తీర్ణంలో ఎంత మోతాదులో వేయాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రోజువారీగా రాబోవు 30 రోజులకు యూరియా సరఫరా పై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. యూరియా నిల్వలు ఆర్ఎస్కేకు రాకముందే ఆ గ్రామంలో ముందుగా రైతులకు సమాచారం అందించి ఎంత మోతాదు వస్తున్నది ఎంత మంది రైతులకు సరిపోతుందని తెలియజేసి ముందుగా అవసరం ఉన్న రైతులకు సక్రమంగా జరిగేలా వ్యవసాయ అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలన్నారు. యూరియా కృత్రిమ కొరత నివారించేందుకు అగ్రికల్చర్, కోపరేటివ్, మార్క్ ఫెడ్, పోలీస్, రెవెన్యూ అధికారులతో జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, కమిటీ ప్రభావవంతంగా పనిచేయాలన్నారు. ప్రైవేట్ వారు ఎమ్మార్పీ కన్నా ఎక్కువకు యూరియా అమ్మితే నోటీసులు ఇవ్వాలని, ఎవరు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు అమ్మితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏ మండలంలో యూరియా సమస్య ఉంటే ఆ మండలానికి యూరియా అందించేలా చూడాలన్నారు. ప్రతి రోజు వ్యవసాయ శాఖ నుంచి వచ్చే డేటా ఆధారంగా ఆ రోజుకి ఎంత సరఫరా వస్తుందో, ఎంతమందికి పంపిణీ జరగబోతుందో ముందుగానే రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఎంత యూరియా అవసరమవుతుందో ముందురోజే ప్రణాళిక వేసుకుని తక్షణమే ఇండెంట్ పంపించాలని, అలాగే వారానికి అవసరమయ్యే మొత్తం యూరియా డిమాండ్‌ను ముందుగానే ఇండెంట్ రూపంలో పంపాలని సూచించారు. ప్రస్తుతం స్టాక్ ఎంత ఉంది..ఆ స్టాక్ ను ఎంతమందికి సరఫరా చేయగలం అనే ప్లాన్ ముందుగానే అధికారులు రూపొందించుకోవాలన్నారు. స్టాక్, సరఫరా, నిల్వలలో ఎలాంటి తేడాలు గమనించిన వెంటనే 6%ఆ% కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. రాబోయే రబీ సీజన్లో జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రాబోయే సీజన్లో జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయరాదనే విషయాన్ని క్షేత్ర స్థాయిలో రైతులకు తెలియ చేసేలా గ్రామ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలో కమిటీలను కూడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను కూడా జారీ చేయడం జరిగిందన్నారు. కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ను రైతులకు తెలియ చేయాల్సిన భాద్యత వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. (తరువాయి 4లో...)

# బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 8)

బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 26, 27, 28 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ కు భద్రత ఏర్పాట్ల నిమిత్తం నాలుగు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు నియమించాలని చెప్పారు. ఒక రోజుకి కనీసం 80 వేల నుంచి లక్షమంది వరకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున, పర్యాటకుల సంఖ్యకు తగినట్టుగా సరిపడా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల కొరకు హెలి రైడ్స్, పారా గ్లైడింగ్, కయాకింగ్, పారాసైలెంగ్, ఫోర్ వీలర్స్ రైడ్స్, గుర్రాలు, ఒంటెలు ప్రదర్శన, జెయింట్ వీల్, డ్రాగన్ ట్రైన్, రంగులరాట్నం, కొలంబస్, బ్రేక్ డ్యాన్స్, రైడ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు అత్యంత ఆహ్లాదం, సరదాగా, సంతోషంతో గడిపే వాతావరణం కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులతో పాటు మెరైన్ పోలీసులు అందుబాటులో ఉంటారని చెప్పారు. బీచ్ ఫెస్టివల్ కు వచ్చే ప్రజలు అధైర్య పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ప్రాచుర్యం పొందిన ఆహార పదార్థాలు ప్రదర్శన, విక్రయాల కొరకు 100 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. సూర్యలంక బీచ్ ను విద్యుత్ వెలుగులతో నింపాలన్నారు. పర్యాటకుల కొరకు 200 డ్రెస్ చేంజింగ్ రూమ్స్, 350 మరుగుదొడ్లు, బాతింగ్ షవర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిన నేపథ్యంలో ప్లాస్టిక్ వాటర్ (తరువాయి 4లో...)

# వైసిపి బ్లూ మీడియా విషం కక్కుతుంది

### రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి
### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి
### యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 8)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మార్కాపురం పట్టణం శివారులో ఉన్న మార్కాపురం మెడికల్ కాలేజీని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ నిర్మాణం ఎంతవరకు వచ్చిందో పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పచ్చి అబద్దాలు వండి వార్చి వేసే వైసిపి బ్లూ మీడియా చివరకు మార్కాపురం మెడికల్ కాలేజీ పైన కూడా పచ్చి అబద్ధాలు ప్రసారం చేస్తున్నారని అన్నారు. ఈ వైసీపీ మీడియాలో మెడికల్ కాలేజీ 80% పూర్తయిందని పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని నిజానికి (తరువాయి 4లో...)

# వెలుగొండ గురుకుల పాఠశాలలో రూ.4 కోట్లతో అదనపు డార్మెటరీ నిర్మిస్తాం

### పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది
### విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్తానాలకు ఎదగాలి
### రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టంబర్ 8)

పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా వెలుగొండ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి, (తరువాయి 4లో...)



## పేదలకు అండగా స్నేహహస్తం ట్రస్ట్
### కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో భోజన వసతి





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 8)**

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ-పరమార్ధంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, “పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం” అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బందిపడే పేదవారు ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. స్థానికులు ట్రస్ట్ చర్యను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని నిలబెడతాయని వ్యాఖ్యానించారు. ట్రస్ట్ సభ్యులు ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్య సహాయం, విద్యారంగంలోనూ సాయము అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు శ్రీను, మీరా మొహిదీన్, మోహన్ కుమార్, గౌస్, కాసింపీరా, ఈర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 9న అన్నదాత పోరు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, సెప్టెంబర్ 8)**

యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ , మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు బాసటగా సెప్టెంబర్ 9వ తేదీన జరగనున్న అన్నదాత పోరు అనే కార్యక్రమంలో భాగంగా ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించే క్రమంలో ‘అన్నదాత పోరు’ పోస్టర్‌ను ఆవిష్కరించిన త్రిపురాంతకం మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చాకిచెర్ల రైతులకు శిక్షణ కార్యక్రమం

## జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి యు గీతాకుమారి





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 8)**

మండల పరిధిలోని చాకిచెర్ల గ్రామం రైతులకు సోమవారం నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి యు. గీత కుమారి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో చర్చించిన అంశాలు వేసవిలో లోతుదుక్కులు, సమస్యాత్మక భూములు బాగుచేసుకొనుట, భూసార పరీక్షలు వాటి ఆవశ్యకత, పచ్చి రొట్ట ఎరువుల వినియోగం, వరిలో విత్తనశుద్ధి, వరి నారుమడి యాజమాన్యం, వరిలో ఎరువులు యాజమాన్యం వరిలో కలుపు యాజమాన్యం, వరిలో జీవన ఎరువుల వాడకము తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి విజయ కుమార్, మండల ఉద్యానశాఖ అధికారి విశాల్, గ్రామ వ్యవసాయ సహాయకులు స్వర్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలి





బాటిల్స్ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మూడు రోజుల వేడుకలకు లక్షలాదిమంది ప్రజలు వస్తున్నందున పారిశుద్ధ్య కార్యక్రమాలు భారీగా చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసేలా అవగాహన కల్పించాలన్నారు. బీచ్ వాలీబాల్, కబాడీ, కో కో, బాక్సింగ్ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. జాతీయస్థాయి క్రీడాకారులు హాజరవుతారని, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కాల్ సెంటర్, పోలీస్ పెట్రోలింగ్ ఉండేలా చూడాలన్నారు. బీచ్ ఫెస్టివల్ ను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ చెప్పారు. వేడుకల నోడల్ ఆఫీసర్ గా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి వ్యవహరిస్తారన్నారు. వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు, విధుల కేటాయింపులను వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 11న బాపట్ల జిల్లాలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అన్నిశాఖల జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు. మడ అడవుల అభివృద్ధిలో భాగంగా సూర్యలంక బీచ్ వద్ద మడ మొక్కలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నాటుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కావడంతో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. మంత్రి పర్యటన సజావుగా సాగడానికి సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి తెలుగు సినిమా రంగంలో ప్రముఖ కథానాయకుడు కావడంతో ప్రజల అత్యధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. భద్రత ఏర్పాట్లు చూసుకోవాలని ఎస్పీకి సూచించారు. అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సముద్ర తీరం వెంట చెత్త, సీసా పెంకులు లేకుండా శుభ్రం చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రోటోకాల్ పక్కాగా అమలు చేయాలన్నారు. స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ శాఖ, డ్వామాశాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వెలుగొండ గురుకుల పాఠశాలలో రూ.4 కోట్లతో అదనపు డార్మెటరీ నిర్మిస్తాం

యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబుతో కలిసి మంత్రి పాఠశాల పరిసరాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రూ.143 కోట్లతో గురుకులాలు, ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు మరమ్మతులు చేశామన్నారు. సాంతోన పథకం ద్వారా ఏదైనా అనారోగ్యంతో చనిపోయిన విద్యార్థి కుటుంబాలకు ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు.వెలుగొండ పాఠశాలలో రూ.4 కోట్లతో విద్యార్థుల కోసం అదనపు డార్మెటరీ నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అన్నారు. విద్యార్థుల కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా భరిస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.

## వైసిపి బ్లూ మీడియా విషం కక్కుతుంది





ఈ మెడికల్ కాలేజీ నిర్మాణం 18% లోపు మాత్రమే పూర్తయిందని అన్నారు. నిజానికి అప్పట్లో ఇదే వైసిపి బ్లూ మీడియా వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని ప్రచారం చేశారని కానీ దాని పరిస్థితి ఏంటో ఇప్పుడు ప్రజలు చూస్తున్నారని అన్నారు. త్వరలోనే ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్యంతో మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, అరకు మెడికల్ కాలేజీ లను 2026వ సంవత్సరంలో పూర్తి చేస్తామని అన్నారు. దీనిపైన క్యాబినెట్లో కూడా చర్చించామని తెలియజేశారు. చివరకు మార్కాపురం జిల్లాకు ప్రతిపక్షాలన్నీ ఏకమై రిలే నిరాహార దీక్షలు, నిరాహార నిరాహార దీక్షలు చేశారని, కానీ వాటిని పెడచెవిన పెట్టి మార్కాపురం ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మార్కాపురం మెడికల్ కాలేజీని ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో 2026 లోపు కచ్చితంగా పూర్తి చేసి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా లోటు లేదు

జిల్లా లో 19 మండలాల్లో బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని, ఈ మండలాల్లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రానున్న రబీ లో బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, రానున్న రబీలో జిల్లాలో ఎక్కడైనా బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. బ్లాక్ బర్లీ పొగాకు సాగు సంబంధించి నర్సీలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వామిత్వ, హౌసింగ్, ఉపాధి హామీ పనుల పురోగతి, వాటర్ మేనేజ్మెంట్, డాక్యుమెంట్స్ అప్ లోడింగ్, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై సమీక్షించి, నిర్దేశించిన లక్ష్యాల సాధించేలా అధికారులు కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఆర్డిఎ పిడి నారాయణ, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక”లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు.

సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, వరకుమార్, కుమార్, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ప్రతి రోజు లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. గడువు లోపలే వినతులకు సమాధానాలు పంపాలన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలను సకాలంలో, గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై ప్రతి శాఖలో ఆడిట్ టీమ్ లతో పాటు నోడల్ అధికారిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఆడిట్‌లో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. కొన్ని శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించి నోడల్ అధికారుల వివరాలను ఇప్పటి వరకు పంపలేదని, తక్షణమే వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నీ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్ ను ఈపిటిఎస్ వెబ్ సైట్‌లో ప్రతి రోజు అప్ లోడ్ చేయాలని, ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# లక్ష రూపాయల బహుమతి

## పదో తరగతిలో 580 మార్కులు సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సన్మానం




మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి








**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 8)**

మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో పదోతరగతి పరీక్షల్లో 580కి పైగా మార్కుల సంపాదించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లక్ష రూపాయలు తాను వ్యక్తిగతంగా అందజేస్తానని మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఎస్టీయు మార్కాపురం మండల శాఖ ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు లక్షలకు పైగా ఉపాధ్యాయుల నియామకాలు, అంతేగాక ఉపాధ్యాయుల బదిలీల విషయంలో కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం తెలుగు దేశ ప్రభుత్వం ఉపాధ్యాయులకు మెరుగైన బోధన మెలకువలను ఇవ్వడంలో విద్యార్థులకు పుస్తకాల బరువు లేకుండా సెమిస్టర్ పద్ధతిలో వారికి సులభంగా అర్థమయ్యే విధంగా తయారు చేశారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ప్రతి నియోజకవర్గంలో విద్యాశాఖ పై స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ కనిపరిచి పాఠశాలలకు సహాయ సహకారాలు అందించాలని కోరి ఉన్నారు. ఈ సంవత్సరం ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు కూడా తల్లికి వందనం కింద పదిహేను వేల రూపాయలు తల్లుల ఖాతాలకు జమ చేసారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చెరువు కట్ట పనుల కింద ఐదు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మార్కాపురం నుండి తర్లుపాడు వరకు డబల్ రోడ్లు శాంక్షన్ చేసారని, నియోజకవర్గస్థాయిలో ఏ సమస్యల ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన ఎం సుధాకర్ , జిల్లాస్థాయిలో అవార్డు పొందిన పాడి శ్రీరామ్ శెట్టి, వి కొండయ్య, దొడ్డ పావని, ఆర్ నాగేశ్వరరావు నాయక్, బోదాల సురేష్ లను ఆదర్శంగా తీసుకొని అందరూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలనేదే నా ఆకాంక్షను తెలిపారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కోరిన కోరిక మేరకు మునుపటి లో కేటాయించిన స్థలంలోనే మీరు భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తెలియజేశారు మరొక అతిథి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శ జీవితాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు అనుసరించాలని ఉపాధ్యాయులను కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందే నాసరయ్య, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీ కృష్ణారావు పాల్గొని ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయుడు ఆదర్శవంతంగా జీవించాలని కోరారు. మరో అతిథి డాక్టర్ పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు ఎవరైనా ఉన్నట్లయితే తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత ముతోజు సుధాకర్, జిల్లా అవార్డు గ్రహీతలు పాడి శ్రీరామ్‌శెట్టి, వి కొండయ్య, దొడ్డ పావని, ఆర్ నాగేశ్వరావు నాయక్, బోదాల సురేష్‌లతో పాటు ప్రత్యేక అవార్డులు పొందిన గొట్టం కృష్ణారెడ్డి, ఎస్కే రఫీ, పి సతీష్ కుమార్, 40 మంది తర్లుపాడు, మార్కాపురం మండల స్థాయిలో అవార్డు పొందిన వారికి రాష్ట్రోపాధ్యాయ సంఘం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల విద్యాధికారులు పి శ్రీనివాసులు, విసిహెచ్ సుబ్రహ్మణ్యం, ఏఐటిసి నాయకులు ఖాసిం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతిరెడ్డి, జి వెంకటేశ్వర్లు, శ్యాం సుభాకరరావు, పిచ్చిరావు ఆనందబాబు, వై శ్రీనివాసరావు, కే ప్రవీణ్ కుమార్, ఎస్‌టియు నాయకులు ఎస్ కె మౌలాలి, ఎస్ కే యూసర్ షరీఫ్, టీవి రమణ, కసిటి జగన్, ఎస్‌కే నజీర్, అక్కల నారాయణ, చీకిరి గాలయ్య, పగడాల మల్లికార్జునరావు, బివి రాజా రమేష్, వి హనుమంతరావు, నల్లకాలవ రవికుమార్, కే సురేంద్ర కుమార్, నూతలపాటి ప్రసాదరావు, ఎం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ భాగస్వామ్యం కావాలి

### ఏకేయూ ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

దేశ నిర్మాణంలోనూ, వికసిత్ భారత్-2047 ఏర్పాటులోనూ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కీలక భూమిక పోషించాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సోమవారం ఆయన రిజిస్ట్రార్ తో కలిసి పరిశీలించిన అనంతరం ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అభినందించారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణం సమతుల్యం కాపాడటంలో ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, రక్త దాన శిబిరాలు, సోషల్ అవేర్నెస్ క్యాంపులు, జాతీయ సమైక్యత దినోత్సవాల తో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించడం శుభ పరిణామమని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు అన్నారు. ప్రస్తుతం ఏ.కే.యూ పరిధిలో 58 యూనిట్లు ఉన్నాయని, మరో 60 యూనిట్లు త్వరలో అందుబాటు లోకి రానున్నాయని డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ వి,సి, రిజిస్ట్రార్ లకు వివరించారు. అంతే కాకుండా ఎన్ఎస్ఎస్ సర్టిఫికేట్లు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలామణి తోబాటు ఎన్ఎస్ఎస్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణ న్యాయం అందించాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీసులు

### పోలీస్ గ్రీవెన్స్‌కు 49 ఫిర్యాదులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల సమస్యల యొక్క ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను నిర్వహిస్తూ బాధితులకు త్వరిత న్యాయం అందించడం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిటిసి ఇన్స్‌పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్లోరోసిస్ పై అవగాహన కార్యక్రమం







**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 8)**

విప్పగుంట పెద్ద వెంకన్నపాలెం ఉప్పలదిన్నె రావులకొల్లు, పాఠశాలలో డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్లోరోసిస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి పోలోరిసిస్ సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఈ సర్వే వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు పీవీ మల్లికార్జున, రవి కిరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి


**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 8)**

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన వాటికి ఆడిటింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఆడిటింగ్ చేయుటలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు క్యూ లైన్ లో కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ వారికి షామ్యానాలు, మంచినీళ్లు అందుబాటులో ఉంచాలని, పోలీసులకు ఆయా కేంద్రాలలో విధులు కేటాయించాలని ఆయన అన్నారు. యూరియా కోసం వచ్చే రైతులకు కేంద్రాలలో



ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రతి గ్రామాలలో గ్రామసభలు పెట్టి ఆ ఊరిలో వరి సాగు ఎన్ని ఎకరాల్లో చేయబడింది, ఎంత యూరియా సరఫరా చేశారు, ఇంకా ఎంత కావాలో వివరాలు తయారు చేయాలన్నారు. గ్రామసభలకు రైతులు రాకపోతే పొలాలకు వెళ్లి యూరియా సరఫరా పై వారికి అవగాహన కల్పించాలని,యూరియా సరఫరా లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు సృష్టించిన యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఏవోలు, ఏ డి ఏ లను హెచ్చరించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో భూములు, పొలాలు, ఇండ్ల స్థలాల రీ సర్వే జరుగుతుందని, అదేవిధంగా స్వామిత్వ సర్వే కూడా జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. అందరూ ఈ సర్వేలో సహకరించి వారి ఆస్తులను కొలతలు వేయించుకొని ప్రాపర్టీ కార్డులు పొందాలని అన్నారు. ఎవరి ఆస్తులను వారే పరిరక్షించుకోవాలని ఆయన తెలిపారు. ఈనెల 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లాలో ఆత్మహత్యలు ఎక్కువైనాయని, 15 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు వారు ఎక్కువగా ఆత్మహత్యలకు గురి అవుతున్నారని, ఈ ఆత్మహత్యల నుండి ప్రజలను కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి టిసిహెచ్ చెన్నయ్య డిమాండ్




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 8)
రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ యూరియా కొరతను సృష్టించి చివరి నిమిషంలో అధిక ధరలు విక్రయించేందుకు కొందరు చూస్తున్నరన్నారు. అటు ప్రభుత్వాలు యూరియా కొరత లేదు పుస్కాలంగా దొరుకుతుందని చెప్తుంటే దుకాణ దారులు మాత్రం ఇంకా రాలేదని కాళీ దుకాణలు చూపుతున్నారన్నారు. దీంతో పంట పండించే రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం దీనిపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి రైతులు పండించిన పంటకు యూరియా సరిపడా అందేలా చూడాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)
మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖ మిషన్ శక్తి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు సంకల్ప అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ వారి సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో జిల్లా అధికారులకు పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల వ్యతిరేక చట్టం 2013 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్, ప్రివెన్షన్, రెడ్ సెల్ ఆఫ్ సెక్సువల్ హెరాస్మెంట్ ఎట్ వర్క్ ప్లేస్ యాక్ట్‌కు సంబంధించి జిల్లాలో పని చేయుచున్న ఏ కార్యాలయంలోనైనా,ఏ శాఖలో నైనా పదిమంది లేదా అంతకంటే ఎక్కువమంది మహిళా ఉద్యోగులు ఉంటే కచ్చితంగా లోకల్ కంప్లైంట్స్ కమిటీ ని ఏర్పాటు చేసి సదరు వివరాలను పిడి ఐసిడిఎస్ వారికి అందజేయాలని కలెక్టర్ ఆదేశించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలి ఎంతమంది సభ్యులు ఉండాలి కమిటీ యొక్క ఆవశ్యకతను గురించి వివరించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మెటీరియల్ పంపిణీ చేసిన డాక్టర్ పిచ్చయ్య



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 8)
గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదవ బజార్ నందు చదువుతున్న 10 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష వ్రాయడానికి అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులైన డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులు నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ బాషా ద్వారా సోమవారం నాడు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు గౌస్ భాష మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలల్లో పాల్గొని విజయాన్ని సాధించాలని ఆశించాలి. పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధనకు కృషి చెయ్యాలని, క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యార్థులు ముందుకు సాగాలని, పాఠశాల స్థాయి నుంచి ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నారాయణ, లక్ష్మయ్య, లీలావతి, అరుణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని దాత పిచ్చయ్య ను అభినందించారు.

# యూరియాను పూర్తిస్థాయిలో సబ్సిడీపై అందించాలి

అక్రమ నిల్వలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి
బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్టపరంగా శిక్షించాలి
న్యానో యూరియాతో సంబంధం లేకుండా యూరియాను ప్రభుత్వమే సప్లై చేయాలి
అధిక రేట్లని అరికట్టాలి
ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)
రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా యూరియా కొరతను నివారించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద యూరియా కృత్రిమ కొరతను నిరసిస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. గత ఏడాది రాష్ట్రంలో 39.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువును రైతులు వినియోగించారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కేవలం 32 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరిపోతాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది అన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 7 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కొరత పడుతున్నాయి అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ హయాంలో రాష్ట్రానికి ఎరువులను పూర్తిస్థాయిలో రప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మరోపక్క ప్రైవేటు ఎరువుల వ్యాపారులు వచ్చిన స్టాకును దాచి, అధిక ధరలకు మార్కెట్లో అమ్ముతున్నారు అన్నారు. అసలే పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, సాగు సాయం అందక, పెరిగిన ఎరువులు, విత్తనాల ధరలతో రైతులు ఈపాటికే రాష్ట్ర వ్యాప్తంగా నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోపక్క న్యానో యూరియా కొనుగోలు చేస్తేనే, యూరియా ఇస్తామంటూ అధికారులు పేర్కొనడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో రైతులకు యూరియా అందించాలని, అక్రమ కొడతా సృష్టిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్ ను అరి కట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతాంగం పట్ల నిర్లక్ష్య ధోరణి గా వ్యవహరిస్తుందన్నారు. రైతులకు యూరియాను అందించటంలో పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, సిపిఐ నాయకులు నల్లూరి మురళి, ఎస్‌డి సర్దార్, ఎం విజయ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ముత్తన అంజయ్య, కొత్తకోట వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య, నూనె మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు రాదాయే మా ఊరికి లేదాయే



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 8)
మండల పరిధిలోని వీర రామాపురం గ్రామంలోనికి బస్సు రావటం లేదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకం ఊరూరా మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని వీర రామాపురం గ్రామ స్త్రీలకు ఆ అవకాశం రాకపోవడం బాధాకరమని మహిళా మణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనిగిరి డిపో నుండి గుడిపాటిపల్లికి ప్రతి రోజు బస్సులు తిరుగుతున్నాయని గుడిపాటిపల్లికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండే వీర రామాపురం గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవటం ఆంతర్యమేమిటో అర్థంకావటం లేదన్నారు. గతంలో రోడ్డు గుంతల మయంగా ఉందని బస్సు నిలుపుదల చేశారని ఇప్పుడు రోడ్డు పోశాక కూడా బస్సు ఎందుకు రాదో అధికారులు ప్రజా ప్రతినిధులు ఎందుకు పట్టించుకోరో తెలియటం లేదన్నారు. రోడ్డు దగ్గర దిగి నడచి రావాలంటే వృద్ధులు గర్భిణీ స్త్రీలు అనారోగ్యంతో బాధపడేవారు పిల్లలు నడవలేక బాధ పడుతున్నారని వర్షం పడితే బస్సు నిలిచే చోట తల దాచుకోను బస్సు షెల్టర్ కూడా లేదని వర్షంలో తడుచుకుంటూ ఇల్లు చేరాలని మా బాధను ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావటం లేదని ఎవరు తీరుస్తారని అమాయకంగా అడిగారు.గతంలో నందనవనం రూట్ బస్సు గుడిపాటి పల్లి బస్సు రెండు వచ్చేవని ఇప్పుడు ఒక్కటి కూడా రావటం లేదన్నారు. వీర రామాపురం గ్రామం గుడిపాటి పల్లికి 2.5 కిలో మీటర్లు నందనవనం గ్రామానికి 5.5 కిలో మీటర్ల దూరంలో ఉంటుందని కావున ఆ గ్రామాలకు వచ్చే బస్సులను వీర రామాపురం గ్రామం వరకు పొడిగించాలని ప్రత్యేకంగా ఏమి కోరుకోవడం లేదని ఈ విషయం అధికారులు ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## పాఠశాల చైర్మన్ రాజారామిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 8)
పాఠశాల వజ్రోత్సవ వేడుకలను నిర్వహించి,జిల్లాలోనే పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముత్తోజ్ సుధాకర్‌ను రాష్ట్రప్రభుత్వం ఆయనకు రాష్ట్రఉత్తమప్రధానోపాధ్యాయుడిగా గురుపూజోత్సవ సందర్భంగా విజయవాడలోని ఏ వన్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ అవార్డును పొందాడు. దీంతో స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ రాజారాడ్డి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్‌ను స్థానిక పాఠశాలలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులందరూ శక్తివంచన లేకుండా విధి నిర్వహణలను కావిస్తూ పాఠశాలల విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి కృషి చేస్తూ అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, అందరి సమిష్టి కృషితో పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. ఇంకా భవిష్యత్తులో ఉపాధ్యాయ బృందమంతా సమిష్టి కృషితో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తేవాలని వారిని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్‌ను పాఠశాల చైర్మన్, హిందూ ఎలిమెంటరీ పాఠశాల చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్, టిడిపి నాయకులు వి వెంకటరెడ్డి, ఈర్ల పెద్ద కాశయ్య, గవత కట్ల సుబ్బయ్య, పి,జాన్ బనియన్, ఎస్ కే, ఖాసిం వలి, బి శ్రీకర్, తదితరులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారికి స్వీట్స్, హాట్స్ పంపిణీ చేసారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 8)
ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన వాటికి ఆడిటింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఆడిటింగ్ చేయుటలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు క్యూ లైన్ లో కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ వారికి షామ్యానాలు, మంచినీళ్ల అందుబాటులో ఉంచాలని, పోలీసులకు ఆయా కేంద్రాలలో విధులు కేటాయించాలని ఆయన అన్నారు. యూరియా కోసం వచ్చే రైతులకు కేంద్రాలలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రతి గ్రామాలలో గ్రామసభలు పెట్టి ఆ ఊరిలో వరి సాగు ఎన్ని ఎకరాల్లో చేయబడింది, ఎంత యూరియా సరఫరా చేశారు, ఇంకా ఎంత కావాలో వివరాలు తయారు చేయాలన్నారు. గ్రామసభలకు రైతులు రాకపోతే పొలాలకు వెళ్లి యూరియా సరఫరా పై వారికి అవగాహన కల్పించాలని,యూరియా సరఫరా లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు సృష్టించిన యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఏవోలు, ఏ డి ఏ లను హెచ్చరించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో భూములు, పొలాలు, ఇండ్ల స్థలాల రీ సర్వే జరుగుతుందని, అదేవిధంగా స్వామిత్వ సర్వే కూడా జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. అందరూ ఈ సర్వేలో సహకరించి వారి ఆస్తులను కొలతలు వేయించుకొని ప్రాపర్టీ కార్డులు పొందాలని అన్నారు. ఎవరి ఆస్తులను వారే పరిరక్షించుకోవాలని ఆయన తెలిపారు. ఈ నెల 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లాలో ఆత్మహత్యలు ఎక్కువైనాయని, 15 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు వారు ఎక్కువగా ఆత్మహత్యలకు గురి అవుతున్నారని, ఈ ఆత్మహత్యల నుండి ప్రజలను కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దళిత నేత నీలం కృషితో చింతగుంట్ల జీవన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

దళిత నేత నీలం నాగేంద్రరావు కృషితో ఎట్టకేలకు కోర్టు చిక్కు ముడులు ఉన్న చింతగుంట్ల జీవన్ భార్యకు జిల్లా కలెక్టర్ జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ మంజూరు చేశారు. నీలం నాగేంద్ర మాట్లాడుతూ 2020వ సంవత్సరం జనవరి 21వ తేదీన పేర్నమిట్టలో జీవన్ అనే దళితుడిని చంపి అగ్రకుల హంతకముట శవాన్ని మాయం చేశారు. భార్య జ్యోతి ఫిర్యాదుతో అనుమానస్పద మృతిగా ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మరలా శవం జీవన్ ఇంటి ప్రక్కన ప్రత్యక్షమైంది. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో పోలీసులు ప్రాథమిక దశలోనే శవ పంచినామాలో కూడా హంతకు ముఠా పేర్లు రాయనివ్వలేదు. ఈ విషయం దళిత నేత నీలం నాగేంద్రరావుకు బాధితుని బంధువులు కలిసి వివరించారు అని, శవాన్ని గుర్తుపట్టటానికి కూడా ఆనవాళు లేకుండా ముఖంపై యాసిడ్ పోశారు. నీలం నాగేంద్ర స్పందించి హాస్పటల్లో ఉన్న శవాన్ని పరిశీలించారు. తమ కులానికి చెందిన యువతితో అక్రమ సంబంధం ఉన్నదని అనుమానంతో పేర్నమిట్ట రెడ్డి సామాజిక వర్గం వాళ్లు చింతగుంట్ల జీవన్ ను చంపి ప్రమాదవశాత్తు మరణంగా చిత్రీకరించారు. చింతగుంట్ల జీవన్ తో పరిచయం ఉన్న యువతి సాక్ష్యం ఇచ్చినా పోలీసులు పరిగణలోకి తీసుకోకుండా అప్పటి తాలూకా సిఐ లక్ష్మణ్ అప్పటి జగన్ బంధువు రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కనుసన్నల్లో జీవన్ హత్య కేసు మాఫీకి తీవ్రంగా కృషి చేశాడు. అప్పటి ఎస్పీ మల్లికా గార్గ్ కు దళిత నేత నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేసి తాలూకా సిఐ లక్ష్మణ్ ని మరియు అప్పటి డి.ఎస్.పి ప్రసాద్ ని విచారణ నుండి తప్పించారు. అప్పటి ట్రైనింగ్ ఎస్పీగా ఉన్న జగదీష్ ను ఈ హత్యపై ప్రత్యేక అధికారిగా నియమించారు. హంతకులందరినీ ఫోన్ డేటా ఆధారంగా జగదీష్ ఐపీఎస్ పిలిపించి విచారణ చేపట్టారు. కానీ మరలా అప్పటి వైఎస్ జగన్ పేసి నుంచి మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి అగ్రకుల హంతకులకు అండగా నిలిచి రెడ్డి హంతక ముఠాను విడిపించుకున్నారు . చివరకు చింతకుంట్ల జీవన్ ది హత్య కాదని ఆక్సిడెంట్ మరణమని పోలీసు అధికారులు పోస్టుమార్టం చేసిన డాక్టర్లపై కూడా ఒత్తిడి తెచ్చారు. విచారణ పేరిట పోలీసులు జీవన్ హత్యను సాగదీసి అంతక ముఠాల అందరిని వదిలేశారు. ఎస్సీ ఎస్టీలు హత్యకు గురైతే సంవత్సరం తర్వాత అన్ డిటెక్టెడ్ చేయాలని చట్టం ఉన్నదని మరల జిల్లా ఎస్పీకి నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. కానీ జిల్లా ఎస్పీ రెండు సంవత్సరముల తర్వాత ఈ కేసును అన్ డిటెక్టెడ్ చేశారు. ఎస్సీ ఎస్టీలు హత్యకు గురైతే పోలీసులు అగ్రకుల హంతకులను అరెస్టు చేయకుండా హంతకులు ఎవరో తెలియదని కేసును అండ్ డిటెక్టెడ్ చేస్తే ఎస్సీ ఎస్టీ చట్ట ప్రకారం బాధిత కుటుంబానికి రిలీఫ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు దళిత నేత నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో రిపోర్టు పంపాలని జిల్లా ఎస్పీని జిల్లా కలెక్టర్ ఆదేశించగా జీవన్ హత్య కేసులో ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తించదని జిల్లా ఎస్పీ తిరిగి రిపోర్ట్ పంపించారు. మరలా నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ ను కలిసి జీవో ఎంఎస్ 3 ప్రకారం ఈ ప్రత్యేకమైన కేసులో రిలీఫ్, ఉద్యోగం ఇవ్వాలని వివరించారు. గతంలో జిల్లాలో జరిగిన మన్నం ప్రసాద్ మరియు ఏల్చూరి రఘురామయ్య తలతోటి నాగేశ్వరరావు హత్య కేసుల్లో కూడా తాము రిలీఫ్ ఉద్యోగాలు ఇప్పించిన ఆర్డర్ కాఫీలను కలెక్టర్కు చూపించారు. స్పందించిన కలెక్టర్ తమీం అన్సార్య చింతకుంట్ల జీవన్ భార్య జ్యోతి కి ప్రభుత్వ ఉద్యోగం రిలీఫ్ రూ.8,25,000 ఎస్సీ, ఎస్టీ మంత్లీ పెన్షన్ మంజూరు చేశారు. ఇంతలో తమ కుమారుడు చింతగుంట్ల జీవన్ హత్య కేసును సిబిసిఐడితో విచారణ జరిపించాలని అంతవరకు భార్య జ్యోతి కి బెనిఫిట్స్ ఇవ్వవద్దని జీవన్ తల్లి లుదియమ్మ హైకోర్టులో కేసు వేశారు. అంతట కోర్టు కేసుతో జీవన్ రిలీఫ్ ఫైల్ ఆగిపోయినది. మరలా నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ ను కలిసి ఎస్సీ ఎస్టీ యాక్ట్ హత్య కేసులో భార్య బ్రతికి ఉండగా ఉద్యోగం రిలీఫ్ భార్యకే చెందుతుందని అమలులో ఉన్న చట్టాలు గురించి మరల కలెక్టర్ కు వివరించారు. మరలా ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్ తో కౌంటర్ పిటిషన్ వేయించారు. జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా నీ కలిసి హైకోర్టులో విచారణ ఆలస్యం అవుతున్నది కాబట్టి అతని భార్య జీవనోపాధి కోసం మొదట ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అంతట జిల్లా కలెక్టర్ హైకోర్టులో కేసు పెండింగ్ ఉన్నప్పటికీ చింతకుంట్ల జీవన్ భార్య జ్యోతి కి కార్మిక శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం మంజూరు చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో దళిత నేత నీలం సమక్షంలో ఉద్యోగ నియామక పత్రాన్ని జీవన్ భార్య జ్యోతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, కలెక్టరేట్ ఏవో రవికుమార్, మెజిస్టీరియల్ సూపరింటెండెంట్ సాయి, మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవిలు ఉన్నారు.

### మంజూరు చేసిన జిల్లా కలెక్టర్



## మైనార్టీలకు ఇచ్చే పథకాలు కొనసాగించాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

గత వైసిపి ప్రభుత్వం మైనార్టీ సోదరులకు ఇచ్చే పథకాలను కూటమి ప్రభుత్వం కొనసాగించాలని కోరుతూ వైసిపి పార్టీకి చెందిన మైనార్టీ సోదరులు మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం వైసిపి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఇమామ్, మౌజంలకు గౌరవ వేతనం అందించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ పథకాలను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేసారు. వాటితో పాటు ఈద్గా, ఖబరాస్తాన్ లకు స్థలం కేటాయించాలని కోరారు. సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సుల్తాన్ భాషా, కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్‌తో పాటు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ




**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 8)**

మండల కేంద్రంలో రైస్ మిల్లులో అన్నదాత పోరు పోస్టర్‌ను పుల్లలచెరువు మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండల కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు మన సమాజానికి మూలస్తంభం. వారి కష్టమే ప్రజల జీవనానికి ఆధారం. రైతుల సమస్యలను పరిష్కరించడం అన్నదాత పోరు లక్ష్యం అని అన్నారు. సెప్టెంబర్ 9న జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మార్కాపురం నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయిలో రైతుల స్వరాన్ని బలంగా వినిపించేందుకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఒకటిగా కదలాలని కోరారు. అలాగే ఈ పోరాటం రైతుల కోసమే కాకుండా భవిష్యత్ తరాల కోసం కూడా అవసరం అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు మార్కాపురం గడియార స్తంభం వద్ద వైయస్సార్ విగ్రహం నుండి ర్యాలీ ప్రారంభమై, అనంతరం సబ్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించబడుతుందని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు విస్తృత స్థాయిలో పాల్గొని అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు దొంగతనాల కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు
## 4 మోటారు సైకిళ్ళు, రూ.7060 నగదు స్వాధీనం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

పలు దొంగతనాల కేసుల్లో పసుమర్తి లక్ష్మీ నారాయణ(గొల్ల పెండ్యాల శ్రీను), పులి అంజిరెడ్డిలను అరెస్టు చేసినట్లు ఒంగోలు సిసిఎస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జగదీష్ తెలిపారు. సోమవారం స్థానిక సిసిఎస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ముద్దాయిలు పసుమర్తి లక్ష్మి నారాయణ స్వస్థలం ప్రకాశం జిల్లా, పామూరు మండలం, చెరుకుపల్లి గ్రామం, పులి అంజిరెడ్డి స్వస్థలం పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, దొండపాడు గ్రామం ఇద్దరు కలిసి దొంగతనాలు చేసుకుంటూ అలా వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడుతూ, గతంలో వీరిద్దరు ప్రకాశం జిల్లాలోని కనిగిరి, పామూరు, సీఎస్ పురం, పుల్లలచెరువు, పొదిలి, ఒంగోలు టౌన్, ఒంగోలు తాలూకా, త్రిపురాంతకం, దర్శి, టంగుటూరు, మద్దిపాడు, పల్నాడు జిల్లాలోని రొంపిచెర్ల, పిడుగురాళ్ళ, వినుకొండ, నరసరావుపేట టౌన్, ఎన్టీఆర్ కమీషనరేట్ లో సత్యనారాయణపురం పిఎస్, గుంటూరు జిల్లాలోని అరాండల్‌పేట, తాడేపల్లి, నెల్లూరు జిల్లాలోని ఉలవపాడు, కర్నూల్ పి ఎస్ నందు పలు పోలీస్ స్టేషన్స్ ఏరియాలల్లో పలు దొంగతనం కేసుల్లో అరెస్ట్ అయి ఉన్నారన్నారు. ఈ నెల ఒకటో తేదీ రాత్రి తాళ్ళూరు మండలం సోమవర్పాడు గ్రామం గుంటిగంగ టెంపుల్ దగ్గర శివాలయం గుడి మెయిన్ గేటు తాళ్లాలు కోసి, గుడిలోని హుండీ ఎత్తుకుని వెళ్ళిన దొంగతనం తాళ్లూరు పి.ఎస్‌లో కేసు నమోదు చేశారు. అదే విధంగా 28.08.2025 ఉదయం 10.30 గంటలకు నరసరావుపేట టౌన్లో ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురు, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ దగ్గర పెట్టి ఉంచి ఏపీ 27 సీఏ 4476 నెంబర్ గల హెచ్‌ఎఫ్ డీలక్స్ నంబర్ గల మోటార్ సైకిల్ వేత్తుకొని వెళ్లాగా, నరసరావుపేట టౌన్ పి. ఎస్‌లో బీఎన్ఎస్‌గా కేసు నమోదు చేశారు. 30.08.2025 రాత్రి 8.30 గంటలకు దర్శి టౌన్లో అద్దంకి రోడ్ ఆర్టీసీ బస్ స్టాండ్ దగ్గర పెట్టి ఉంచిన ఏపీ 39 ఎఫ్ఎఫ్6068 నెంబర్ గల బీఎన్ఎస్ మోటార్ వేత్తుకొని వెళ్లాగా, దర్శి టౌన్ పి. ఎస్‌లో కేసు నమోదు చేశారు. 31.08.2025 ఉదయం సమయంలో గుంటూరు టౌన్లో ఆర్టీసీ బస్ స్టాండ్ దగ్గర పెట్టి ఉంచిన ఏపీ07బీపీ7224 నెంబర్ గల రెడ్ కలర్ షైన్ మోటార్ సైకిల్ వేత్తుకొని వెళ్లాగా, ఓల్డ్ గుంటూరు పిఎస్‌లో కేసు నమోదు చేశారు. సెప్టంబర్ ఒకటో తేదీన ఉదయం 4.15 గంటలకు నరసరావుపేట టౌన్లో సతీష్ రోడ్, హెచఎఫ్ఐ ఫాస్ట్ ఫుడ్ షాప్ దగ్గర పెట్టి ఉంచిన ఏపీ27ఏటీ 9472 నెంబర్ గల హెచ్‌ఎఫ్ డీలక్స్ నంబర్ గల మోటార్ సైకిల్ వేత్తుకొని వెళ్లాగా, నరసరావుపేట టౌన్ పి. ఎస్‌లో కేసు నమోదు చేసారు. ఈ కేసులను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు సిసిఎస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జగదీష్, తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జునరావు, ఏఎస్ఐ జి మోహన్‌రావు, ఒంగోలు సిసిఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసుకు సంబంధించి అన్ని కోణాలలో దర్యాప్తు చేసి టెక్నికల్, నాన్ టెక్నికల్ ఆధారాలతో సోమవారం ఉదయం 11 గంటలకు తాళ్లూరు మండలం, గుంటిగంగ గుడి వద్ద, వడియరాజుల సత్రం దగ్గర అరెస్టు చేసి ముద్దాయిల వద్దనుండి చిల్లర నాణ్యాలు మరియు నోట్లు కలిపి మొత్తం రూ.7060, నాలుగు మోటార్ సైకిళ్ళు (సుమారు విలువ 2 లక్షలు) స్వాధీనపరుచోకవడం జరిగిందన్నారు. దొంగలను అరెస్టు చేయటలో అత్యంత ప్రతిభ కనపరిచి, చోరి కాబడిన సొత్తును రికవరీ చేసిన ఒంగోలు సి.సి.ఎస్ సీఐ జగదీష్, తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జునరావు, ఏఎస్సై మోహన్‌రావు, ఒంగోలు సి.సి.ఎస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, బాలంజనేయులు, కానిస్టేబుల్స్ రవి, అంజిబాబు, రఘులను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి






**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 8)**

స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ప్రకృతి వ్యవసాయ కూరగాయల స్టాల్ ను ఏర్పాటు చేశారు. వ్యవసాయ అధికారి రాము మాట్లాడుతూ ఎటువంటి రసాయన మందులు వాడకుండా ప్రకృతి సిద్ధమైన కూరగాయలు తినటం వలన సహజ సిద్ధమైన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవచ్చని తద్వారా రోగనిరోధక శక్తి పెంపొందించుకోవచ్చు అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ 2 మందాకిని, జ్యోతిష్ణ, ఏడుకొండలు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

కావలి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి ఉదయగిరి బ్రిడ్జి కు దక్షిణం వైపున సుమారు 55-60 సంవత్సరముల వయస్సు కలిగిన గుర్తుతెలియని మగ వ్యక్తి పూరి ఎక్స్ప్రెస్ రైలు రాకను గమనించి ఆత్మహత్య చేసుకోవాలని అను ఉద్దేశంతో రైలు కిందపడి మరణించడం జరిగింది.సదరు వ్యక్తి తెలుపు రంగు అరచేతుల చొక్కా, పిస్తా గ్రీన్ కలర్ లుంగీ, పచ్చ ఎరుపు గీతాలు కలిగిన బులుగు రంగు నిక్కర్ ధరించి ఉన్నాడు. సదరు వ్యక్తి వద్ద చెన్నై సెంట్రల్ నుండి ఒంగోలు వరకు వెళ్ళు టికెట్ ఉన్నది దీని ఆధారంగా సదరు మరణించిన వ్యక్తి ఒంగోలు పరిసర ప్రాంతాలకు చెందినటువంటి వ్యక్తి అయి ఉండవచ్చునని భావించడం అయినది. ఈ వ్యక్తి నడుముకు నేవీ బులుగు రంగు బెల్ట్ ధరించి ఉన్నాడు. ఇతనికి చాతిపై ఇదివరకు ఆపరేషన్ చేసినటువంటి మార్క్ కలదు. వీపు పై పెద్ద కనిత కలదు. సదరు వ్యక్తి వివరములు తెలిసిన వారు కావలి ఎస్ఐ కే వెంకట్రావుని ఫోన్ 9440627648ను సంప్రదించాలన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ






**(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 8)**

కొండపి ప్రభుత్వ హైస్కూల్లో అంగనవాడి టీచర్లకు పీఎంఎన్‌ఈవై ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకముకు మొబైల్లో ఆన్లైన్ యాప్‌కు సంబంధించి కొండవి సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం గర్భిణీతో ఉన్న తల్లులకు కేంద్ర ప్రభుత్వం అందించే నగదు తల్లి వివరాలకు మొబైల్లో అప్లోడ్ చేయడం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపి సిడిపిఓ సుశీల దేవి, కొండపి మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## క్యూలో నిల్చున్న వారిని కూర్చోబెట్టి తప్పుడు ప్రచారం

### యూరియా కొరత పేరిట వైసీపీ డ్రామా గుట్టురట్టు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 8)**

రాష్ట్రంలో యూరియా కొరత పేరిట రాద్ధాంతం చేస్తున్న వైకాపా గుట్టు మరోసారి రట్టు అయింది. అసత్య ప్రచారంలో అడ్డంగా దొరికిపోయిన వినుకొండ నియోజకవర్గం ఈపూరు వైకాపా నేతలు రైతులందరి ముందు అభాసుపాలయ్యారు. కావాలనే ప్లాన్ చేసిన ధర్నా ప్రచారం బెడిసి కొట్టడంతో రైతులతోనూ చీవాట్లు తిన్నారు. వివరాల్లోకి వెళితే సోమవారం ఈపూరు పీఏసీఎస్ ముందు కొందరు రైతులు యూరియా కోసం నిల్చుని ఉన్నారు. వారి వంతు కోసం వేచి చూస్తున్న సమయంలో నుంచోవడం ఎందుకు కూర్చోమంటూ సలహా ఇచ్చిన ఒక వైకాపా మనిషి ఆ ఫో టోలు తీసి స్థానిక సోషల్ మీడియా గ్రూపుల్లో యూరియా కోసం రైతుల ధర్నా అంటూ తప్పుడు ప్రచారం చేశారు. విషయం తెలుసుకున్న ఈపూరు పీఏసీఎస్ ఛైర్మన్ హనుమయ్య రైతులతో మాట్లాడితే అసలు వెలుగు చూసింది. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన లేని యూరి యా కొరత పేరిట వైకాపా వాళు ఇలా దుర్మార్గపు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. సొసైటీ కార్యాలయం వద్ద రైతులు ఒక్కొక్కరిగా యూరియా బస్తాలు తీసుకుంటున్న సమయంలో వైసీపీ యువ నాయకులు వారిని కూర్చోబెట్టి ధర్నా చేస్తున్నట్లు ఫోటోలు తీసి తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సొసైటీలో రోజు మార్చి రోజు యూరియా కట్టలు రైతులకు సక్రమంగా పంపిణీ చేస్తున్నామని, ఎవరికీ అందకుండా లేవన్నారు .ఇంకా సొసైటీ 880 బస్తాల నిల్వ ఉందన్నారు. అయినా ఇలా తప్పుడు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెట్టి శు నకానందం పొందడం సిగ్గుచేటన్నారు.

## వెదుళ్ళ చెరువు గ్రామ టిడిపి కార్యకర్తల కుటుంబాలను సందర్శించిన డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 8)**

వెలిగండ్ల మండలం వెదుళ్ళ చెరువు గ్రామం ఎస్సీ కాలనీలో ఈ మధ్యకాలంలో హఠాత్తుగా మరణించిన టిడిపి కార్యకర్తల గృహాలను డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి సందర్శించారు. ఆ కుటుంబాలను ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు అన్నారు. అదే విధంగా గ్రామంలో మురికి కాలువలు చెత్తాచెదారం పడి పేరు కొనిపోయి ఉన్నాయని, దానితో దోమలు ఎక్కువయ్యి మలేరియా జ్వరాలు చక్రవర్తిమైన జరాలతో చాలా ఇబ్బంది పడుతున్నామని అదేవిధంగా ఇంద్ర గాంధీ ప్రధానమంత్రి అయినప్పుడు ఇచ్చిన ఇళ్లల్లో ఇప్పటికీ ఉంటున్నామని ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇప్పియాలని వారిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే కచ్చితంగా ఆ పనిని నెరవేరుస్తానని ఆయన మాట ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గ్రామస్తులందరూ వారికి రుణపడి ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కు వెంకటరమణారెడ్డి, తగరం ఇమ్మానియేల్, తగరం ఏసు, కాటిపోగు బర్నయ్య, తగరం శాస్త్రి, పౌల్ రాజ్, సిహెచ్ ఎజ్రా, తగరం నాగేషు, తగరం యేసు రత్నం, తగరమే ప్రేమ సుమన్ తదితరులు పాల్గొని గ్రామ సమస్యలు విన్నవించుకున్నారు.

## కనపడటం లేదు

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 8)**



మండలంలోని పై రెడ్డిపాలెం గ్రామానికి చెందిన పతకమురి మాల్యాద్రి రెండు రోజులుగా కనపడటం లేదని పొన్నలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ అనుక్ సోమవారం మీడియాకు తెలిపారు. మాల్యాద్రి భార్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# వినాయక చవితి ఊరేగింపులో పోలీసుల పై దాడిని ఖండించిన రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 8)**

ఒంగోలు, కర్నూలు రోడ్ ఫ్లై ఓవర్ దగ్గర విధులు నిర్వర్తిస్తున్న పోలీసుల పై జరిగిన దాడిని రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. సమాజ శాంతి భద్రతల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులపై జరిగిన ఈ దాడి అమానుషమని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం పేర్కొంది. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో నిమగ్నమై ఉన్న పోలీసులపై ఇలాంటి దాడులు తీవ్రంగా ఖండనీయమని సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ అమానుషమైన, అరాచకపూరిత ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే పోలీసులపై ఇలాంటి దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సంఘం స్పష్టంచేసింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం ప్రభుత్వ, ఉన్నతాధికారులను కోరింది. పోలీసులపై దాడి జరిగిన తేదీ, సమయం: 07.09.2025 మధ్యాహ్నం సుమారు 12:00 గంటలకు ది.07-09-2025 న ఒంగోలు పట్టణంలోని ఫ్లై ఓవర్ దగ్గర వినాయక చవితి ఊరేగింపులో శాంతి భద్రతల పరిరక్షణ కోసం డ్యూటీ చేస్తున్న సమయంలో శ్రీనగర్ కాలనీ 4వ లైన్ లో వెన్నపూస వెంకటేశ్వర్ రెడ్డి 45వ డివిజన్ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు (45వ డివిజన్ కార్పొరేటర్ భర్త) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం ఊరేగింపు కార్యక్రమంలో కర్నూలు ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ డి శ్రీనివాసరావు, సిబ్బంది జి.రవికుమార్(కానిస్టేబుల్) అధిక సౌండ్ తో వస్తున్న డీజే స్పీకర్ బాక్సులు కర్నూల్ ఫ్లైఓవర్ దగ్గర ఆపి, అధిక ధ్వని లేకుండా వినాయకుని ఊరేగింపు కార్యక్రమం జరుపుకోమని ట్రాఫిక్ సిబ్బంది కమిటీకి తెలియజేయగా, మద్యం మత్తులో ఉన్న యువకులు ఎవడ్రా మా డీజే ఆపేదని అసభ్యకర పదజాలంతో డ్యూటీ లో ఉన్న ఎస్ఐ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ రవికుమార్ పై దాడి చేసినారు. అదే రోజు సాయంత్రం ఒంగోలు టౌన్ ఆఫీస్ దగ్గర విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిపై దౌర్జన్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రకాశం జిల్లా ఎస్పీని కోరారు. ఇటీవల హైదరాబాద్ మల్కాజిగిరిలో డీజే సౌండ్





కారణంగా ఒక కానిస్టేబుల్ మరణించిన ఘటన అందరికీ తెలిసిందే. అటువంటి విషాద సంఘటనలు పునరావృతం కాకుండా, టౌన్‌లో వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డీజే సౌండ్ సిస్టమ్స్, అధిక శబ్దమిచ్చే మైకులను వినియోగించకుండా, వినాయక నిమజ్జన ఊరేగింపులు నిర్వహించాలని పోలీసులు సూచించారు. అంతేగాక క వ్యక్తిగత అజెండాలతో పోలీసులపై దాడులు చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి, చట్టానికి వ్యతిరేకం మన్నారు. ఈ విషయంపై ప్రకాశం జిల్లా ఎస్పీ మరల పోలీసులపై భౌతిక దాడులు జరగకుండా చట్ట ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఆంధ్రప్రదేశ్ గౌరవ డీజీపీ గారిని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, పోలీసులపై దాడి చేసిన వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ సంఘం కోరుతున్నాము. పోలీస్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్. హజరత్తయ్య (సీఐ సింగరాయకొండ), రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తిరుపతి స్వామి (ఆర్ఎస్ఐ ప్రకాశం జిల్లా), కో ఆప్షన్ సభ్యులు ఐ. మాల్యాద్రి (ఎఎస్ఐ), డబ్ల్యూహెచ్‌సీ శ్రీదేవి, ఏఎస్సై అహ్మద్ భాష, మద్దిపాడు పీఎస్, పీసీ శివరామకృష్ణ, ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో 11 రోజులుగా జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో శాంతిభద్రతల కోసం పోలీసులు రాత్రి పగలు నిద్ర మానుకొని కృషి చేస్తున్నారని, ఇలాంటి సందర్భంలో విధుల్లో ఉన్న అధికారులపై దాడి చేయడం అమానుషమని పేర్కొన్నారు. ఈ ఘటనలో పాల్గొన్న నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు వెంటనే తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీసులు తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి, ప్రజల భద్రత కోసం పగలు,రాత్రులు కష్టపడతారు. వారి సేవలకు గుర్తింపు ఇవ్వకుండా, దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి, చట్టవ్యవస్థకు వ్యతిరేకం. భవిష్యత్తులో శాంతిభద్రతలకు సవాళ్లు విసిరే వారందరికీ చట్టం ముందు ఎవరూ పెద్దవారు కాదన్న సంకేతం ఇవ్వాలని సంఘం విజ్ఞప్తి చేస్తోంది. ఇలాంటి కఠినమైన చర్యల ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చు. ప్రజాస్వామ్యంలో చట్టానికీ, శాంతి భద్రతలకూ అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, వాటిని కాపాడటానికి పోలీసులు చేస్తున్న కృషికి సమాజంలోని ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని పోలీస్ అధికారుల సంఘం ఈ పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసారు. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నుంచి జిల్లా పోలీసులు యొక్క సంక్షేమానికి ప్రాధాన్యతని ఇస్తున్నారు. పోలీసులు పై జరిగిన దాడిని ఖండిస్తూ, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.

# యూరియా కొరతతో రైతుల ఇక్కట్లు

**కృత్రిమ కొరత - బ్లాక్ మార్కెట్లో అక్రమ దందా**

**చోద్యం చూస్తున్న ప్రభుత్వం, అధికారులు**

**కనిగిరి తహసిల్దార్ కార్యాలయం వద్ద**

**ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు ధ్వజం**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 8)**

యూరియా, డిఏపి కొరతతో రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ అధ్యక్షతన స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు. యూరియాతో పాటు రైతులకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని డీలర్లు, కూటమి నేతలు కృత్రిమ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని వారు అన్నారు. కూటమి నేతలు కేంద్రంలో మేమే రాష్ట్రంలో మేమే డబల్ ఇంజన్ సర్కారు అధికారంలో ఉందని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ప్రభుత్వనికి ముందుచూపు లేని కారణంగా రైతులకు అవసరమైన యూరియా, డిఏపి అలాగే ఇతర ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతేడాది రాష్ట్రానికి 39 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువుల అవసరం ఉండగా అందులో యూరియా 6.65 లక్షల టన్నులు ఉంది. ఈ ఏడాది సాగు విస్తీర్ణం 70 శాతమే గత్త ఏడాది కంటే తగ్గింది. దానికి తోడు అదనంగా యూరియా ఎరువులు రప్పించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మరి రైతులు ఎందుకు రోడ్డెక్కుతున్నారు. ప్రభుత్వానికి పట్టదా. గతం కంటే అదనంగా కేటాయించామని గొప్పలు చెబుతున్న కూటమి నేతలు మరి రైతులు రోడ్డు ఎందుకు ఎక్కుతున్నారని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే ఎరువులను అక్రమంగా బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్న ఘటనలు చూస్తున్నప్పటికీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఖాసీంపీరా, పి సుబ్బారావు, సిహెచ్ పవన్ కళ్యాణ్, యు వెలుగొండయ్య, రాము, పి శ్రీను, ఆర్ అంకమ్మ, కోటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పొదిలి భవిత పాఠశాలలో పుట్టినరోజు వేడుక జరుపుకున్న చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 8)**

పొదిలి పట్టణంలోని భవిత పాఠశాలలో సోమవారం నాడు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు తన పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణారావు భవిత పాఠశాల విద్యార్థులకు స్వీట్లు అరటి పళ్ళు విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ భవిత పాఠశాలకు అవసరమైన సదుపాయాలు కలగ చేస్తానని భవిత పాఠశాలను విద్యార్థుల మధ్యలో తన పుట్టినరోజును జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక నాయకులు దాసరి గురుస్వామి, భవిత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పొగాకు పంట నుండి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, సెప్టెంబర్ 8)**

నూజెండ్ల మండలంలోని చింతలచెరువు గ్రామంలో, పొగాకు పంటను వదిలి, రైతులు ఆర్థికంగా లాభదాయకమైన మరియు పర్యావరణపరంగా అనుకూలమైన ప్రత్యామ్నాయ వ్యవసాయ పంటల వైపు దృష్టి సారించే విధంగా పంట విభజన అవగాహన కార్యక్రమం సెప్టెంబరు 8, 2025న నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, రైతులకు పలు మార్గదర్శక సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పొగాకు పంట వల్ల గడచిన కాలంలో రైతులు ఎదుర్కొంటున్న మార్కెట్ సమస్యలు, ఆరోగ్యపరమైన ప్రభావాలు, మరియు పర్యావరణ నష్టాలను దృష్టిలో పెట్టుకుని, ఇప్పుడు ప్రత్యామ్నాయ పంటల వైపు మారాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల ప్రోత్సాహక పథకాలను రైతులు వినియోగించుకొని, పప్పుదినుసులు, కూరగాయలు, పసుపు, మిర్చి, తెనుగు తోటల వంటి లాభదాయక పంటలను సాగు చేయాలి. రైతులకు వివిధ పంటల సాగు విధానాలు, వాటి మార్కెట్ అవకాశాలు, పెట్టుబడి, లాభాలపై సమగ్ర అవగాహన కల్పించ్యారు. పంట మార్పిడి ద్వారా భూక్షయం తగ్గించడం, నీటి వనరుల సమర్థవంతమైన వినియోగం, పంటలలో వచ్చే వ్యాధుల తగ్గింపును సాధించవచ్చని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, రైతు సమాఖ్య ప్రతినిధులు, గ్రామస్తులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం రైతుల్లో మంచి స్పందనను పొందారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు తదుపరి రోజుల్లో మరిన్ని గ్రామాలలో కూడా నిర్వహించనున్నట్టు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# దాడి చేయడం, ఎదురు కేసులు పెట్టడమే వైకాపా పనిగా మారింది



**వినాయక నిమజ్జనంలో తాగొచ్చి గొడవ చేసి తలలు పగలగొట్టారు**
**విచారణకు వెళ్లిన పోలీసుల పై కారం రోకళ్లతో దాడి చేశారు**
**అనారోగ్య మరణానికి రాజకీయ రంగు పులుముతున్నారు**



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 8)**

వినుకొండ నియోజకవర్గం శావల్యపురం కేంద్రంగా కొన్నిరోజులుగా జరుగుతున్న పరిణామాలపై సోమవారం మీడియా ముఖంగా కీలక వివరాలు వెల్లడించారు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు. దాడి చేయడం ఎదురు కేసులు పెట్టడమే వైకాపా నేతలకు పనిగా మారిందని, నిమజ్జనం రో జు కావాలని గొడవ చేసింది, తలలు పగలగొట్టింది, పోలీసులపై దాడి చేసింది కాక, గుండెపోటు మరణాన్ని కూడా రాజకీయం చేయడం వారికే చెల్లిందని మండిపడ్డారు. శావల్యాపురం మండల టీడీపీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, కారుమంచి టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ యర్రమాసు కోటేశ్వరరావుతో కలసి ఈ మేరకు మీడియాతో మాట్లాడారు మాజీ ఎమ్మెల్యే, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు. ఈ సందర్భంగానే వినుకొండ నియోజకవర్గం ప్రజలంతా వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కారుమంచిలో జరిగింది కప్పిపుచ్చుతూ బొల్లా రకరకాల కథనాలు అల్లుతున్నాడని మండిపడ్డారు. 2వ తేదీన ఇదే పోలీసుల సమక్షంలో వైకాపా వర్గం వారి నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందని, కానీ 4వ తేదీన తెలుగుదేశం వారి కార్య క్రమంలో ఘర్షణ జరగడం వెనక ఎవరున్నారో అందరికీ అర్థం అవుతుందన్నారు. కావాలని వైకా పా వర్గానికి చెందిన తాగి వచ్చి కావాలని గొడవ చేశారు, సురేష్ అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త తల పగల గొట్టారని తెలిపారు. ఆ పనిచేసిన వారి పట్టుకోవడానికి వెళ్లిన పోలీసులపైనా కారం, రోకళ్లతో దాడి చేశారని, అనంతరమే పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా కేసులు పెట్టారని అన్నా రు. ఆ క్రమంలో కొందరు తెలుగుదేశం వారిపైనా కేసులు నమో దయ్యాయని అయినా చట్టాన్ని గౌరవించి ప్రశాంతంగా ఉన్నామ న్నారు. కానీ బొల్లా కావాలని దీనికి రాజకీయ రంగు పులుము తున్నారని మండిపడ్డారు. పైగా 4వ తేదీన ఇదంతా జరిగితే 7వ తేదీన అనారోగ్యంతో ఒకరు చనిపోతే అది కూడా తెలుగుదేశం పని ఎలా అంటారని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి గుండె చికిత్స తీసుకుంటున్న విషయం కూడా అందరికీ తెలుసన్నారు. ఇదే కారుమంచిలో బొల్లా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ బొమ్మ విషయంలో గొడవ జరిగితే తెలుగుదేశం పార్టీ వారిని దారుణంగా కొట్టారని తిరిగి బాధితులపైనే 307 కేసులు పెట్టి 15రోజులు జైల్లో ఉంచిన దుర్మార్గాలు చూశామన్నారు. నాడు దాడుల్లో తలలు పగిలినా, కళ్లు పోయినా తాము ఎప్పుడూ ప్రతీకారానికి పోలేదని గుర్తు చేశారు. చివరకు నాటి ఘటనపై పోలీసులు సీసీ కెమెరాలు చూసి నలుగుర్ని అరెస్ట్ చేస్తే బొల్లా వారిని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తీసుకుని వచ్చి కారులో ఊరిలో వదిలి పెట్టారని, అది ఆరోజుల్లో ఉన్న శాంతిభద్రతల పరిస్థితి అన్నారు. కానీ ఇప్పుడు అభివృద్ధి గురించి తప్ప వేరే ఆలోచన లేకున్నా బొల్లా బురద జల్లాలని చూడడం దుర్మార్గమన్నారు మక్కెన. ఎక్కడ ఏం జరిగినా చివరకు భార్యాభర్తలు, అన్నదమ్ముల మధ్య గొడవ జరిగినా తెలుగుదేశం పార్టీ మీదనే వేస్తారు. పొలాల పంచాయితీలు, మద్యం మత్తులో గొడవలు ఇలా ఏం జరిగినా లోకేష్, రెడ్‌బుక్ రాజ్యాంగం అంటే ఎలా? అని చురకలు వేశారు. కారుమంచి టీడీపీ సీనియర్ నాయకులు ఎర్రమాసు కోటేశ్వరరావు మాట్లాడుతూఇక్కడ ఏ గొడవ జరిగింది అని సృష్టించడం కాకపోతే ఇక్కడేం జరగలేదన్నారు. నిమజ్జనం సందర్భంగా పెద్దలంతా దగ్గరే ఉండి ఎక్కడ గొడవలు లేకుండా కుర్రాళ్లను పంపించడం జరిగిందన్నారు. ప్రశాంతంగా సాగుతున్న నిమజ్జన యాత్రలో వైకాపా వాళ్లు తాగి వచ్చి గొడవ చేశారని, కావాలని కొట్టారు, సురేష్ తల పగలగొట్టారని తెలిపారు. బొల్లా బ్రహ్మనాయుడు ఆ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. శావల్యాపురం మండల టీడీపీ అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు మాట్లాడుతూ వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడు తెలుగుదేశం వారిని పోలీస్ స్టేషన్ మెట్లు కూడా తొక్కని వ్వలేదని, ఏకపక్షంగా కేసులు పెట్టారని కానీ ఈ రోజు ఆ పరిస్థితులు లేవన్నారు. పోలీసుల అనుమతి తీసుకుని చేసిన కార్యక్రమంలో కావాలనే చిచ్చు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ గద్దె మస్తానురావు, సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం, కారుమంచి గ్రామ పార్టీ అధ్యక్షులు ముప్పా గిరి ప్రసాద్, పాల్గొన్నారు.

## దొండపాడు మట్టి తవ్వకాల పై చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సీరియస్

**సమగ్ర నివేదిక కోరడంతో క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులు**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 8)**



వినుకొండ నియోజకవర్గం దొండపాడు గ్రామ పరిధిలో మట్టి తవ్వకాలకు సంబంధించి వచ్చిన వార్త కథనంపై చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్రంగా పరిగణించినట్లు ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి. మీడియాలో వచ్చిన కథనాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై నివేదిక కోరడంతో స్థానిక అధికారులు కూడా హుటాహుటిన కదిలారు. ఇప్పటికే రెవెన్యూ సిబ్బంది మట్టి తవ్వకాలు జరిగి ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులనూ అడిగి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు ఉంటాయని, ఎవరైనా ఉపేక్షించే లేదని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నట్లు వారి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఎక్కడా ఎవరికి ఎలాంటి తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదని, ఒకవేళ ఎవరైనా తమ పేరో, ప్రభుత్వం పేరో చెబితే మాత్రం ఊరుకునేది లేదని ఆయన తెలిపినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మట్టి, ఇసుక తవ్వకాలు సహా వేరే ఏ పనిలో అయినా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఎవరైనా ప్రవర్తించినా, తప్పుడుగా పేర్లు వాడుకున్నా తీవ్రంగా పరిగణిస్తామన్నారు. అంతేకాక ఇక పై నియోజకవర్గం వ్యాప్తంగా ఎక్కడ ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తామని, స్థానిక నాయకత్వం, శ్రేణులు కూడా అప్రమత్తంగా ఉండి, ఇలాంటి ఘటనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈఓల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 8)**



తర్లుపాడు మండల స్థాయి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ,ఉపాధ్యాయే ఇతరులకు సుమారు 15 మందికి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ఉత్తమ అవార్డులకుఎంపిక కావడం జరిగింది. అందులో11 మంది ఎస్ జి టి లకు, ఒకరికి స్కూల్ అసిస్టెంట్‌కు, ముగ్గురు ఇతరులు ఎంపికయ్యారు. ఎంఈఓలు, డి సుజాత, ఏ అచ్యుతరావు, హెచ్ఎంఎం సుధాకర్ లు కలిసి సంయుక్తంగా మాట్లాడుతూ మీరందరూ పాఠశాల విద్యాభివృద్ధికి తమ వంతు బాధ్యతగా మిగుల కృషి చేసిన వారన్నారు. భవిష్యత్తుల వీరందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. మిగిలిన వారందరూ కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల వివరాల తెలపడం జరిగింది. అందులోకే,మస్తాయ్య, ఎంపీపీ స్కూల్ తర్లు పాడు. షేక్ఆర్ అన్వర్భాషగోరు గుంతలపాడు ఎంపీపీస్కూల్, కుద్రధనలక్ష్మి, ఎంపీపీ స్కూల్ చెన్నారెడ్డిపల్లి, ఎంగురువిరెడ్డి ఎంపీపీస్కూల్పతేపురం. ఏమౌనికఎంపీపీ స్కూల్గొల్లపల్లిఎంవెంకట నారాయణఎంపీపీఏఏ స్కూల్కేతగుడిపి,ఎంభూదేవి, ఎంపీపీ ఉర్దూస్కూల్ తుమ్మలచెరువు. ఎన్ అజయ్ బాబు,ఎంపీపీస్కూల్జంగంరెడ్డిపల్లి. ఎం వి ఎస్ ఎ్రసామ్ముకుమార్ఎంపీపీ స్కూల్ రాగసముద్రం. జెయేసయ్య ఎంపీపీ స్కూల్ పోతులపాడు. పి చిన్న వెంకటేశ్వర్లు ఎంపీపీ స్కూల్ గానుగపెంట. జె సారా అనసూర్య లలితకిరణ్మైఎస్ఎ, ఎస్ఎస్లూ, థరన్ ఉన్నత పాఠశాల తర్లు పాడు. టి అచ్చిరావు, ఎస్ ఆర్ ఎమ్ టి, సి ఆర్ పి జడ్పీ మీర్జా పేట. ఎన్ వనిత జ్యోతి, ఐ ఈ ఆర్ పి ఎంపీపీ స్కూల్ తర్లు పాడు. షేక్ మాలిక్ భాషమెసెంజర్,ఎంఈఓకార్యాలయం తర్లు పాడు. వీరినందర్నీ ఎంఈఓ దేవరకొండ సుజాత, ఎంఈఓ 2 అచ్యుత సుబ్బారావులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్లు పైవారిని ఘనంగా సన్మానించారు.

## జార్జి ఇంజనీరింగ్ అటానమస్‌లో బిటెక్, డిప్లమా విద్యార్థులకు శ్రీ స్వామి విరజానందచే ప్రేరణ కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 8)**




స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం బిటెక్, డిప్లమా విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రహ్మంగారి మఠం అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ స్వామి వివేకానంద విచ్చేసి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను ఆశీర్వదించారు. మొదట విద్యా గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి విరజానంద స్వామీజీ గారు తన సందేశంలో ఓర్పును ,నేర్పును సంతరించుకుంటే మంచి శిల్పాలుగా మార్చడానికి విద్యాలయాలు ఉన్నాయని, ఎవరైనా జీవితంలో విజయం సాధించాలంటే ఓర్చు కోవడం నేర్చుకోవడం అలవర్చుకోవాలని గురూజీ స్వామీజీ హితవు పలికారు. తరగతి గది అనేది జ్ఞానాన్ని పురుడు పోసుకునే ప్రసూతి మందిరమని, అజ్ఞానాన్ని ఖననం చేసే స్మశానమని, సమాజానికి అవసరమైన అన్ని నిర్మాణాలను తయారు చేసే కర్మగారమని, అన్ని కులాలు, మతాల వాళ్ళు, అన్ని ప్రాంతాల వాళ్ళు కలిసి ఉండే సమతా మందిరం అని, కనుకనే విద్యాలయము పవిత్ర దేవాలయము అంటారని పేర్కొన్నారు. కనుకనే విద్యాలయాన్ని పవిత్ర దేవాలయము అంటారని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని విద్య యొక్క విలువను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని దేవతలందరి దగ్గర ఆయుధాలు ఉన్నాయి. కానీ ఒక సరస్వతి దేవి దగ్గర మాత్రమే చదువు అనే ఆయుధం ఉంది అని విద్యార్థులు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 700 మంది నూతనంగా కళాశాలలో బీటెక్, డిప్లమా చేరిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో మంచి ప్రేరణ పొంది గురువు ఆశీస్సులను స్వీకరించారు. అనంతరం స్వామీజీని కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డీన్ అకాడమిక్స్ , ఫస్ట్ ఇయర్ అకాడమిక్ డీన్,వివిధ వివిధ విభాగాధిపతులు, ఫస్ట్ బీటెక్, డిప్లమా విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొని మంచి ప్రేరణ, ఆశీస్సులు పొందారు.

## సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 8)**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ అన్నారు.స్థానిక పుల్లలచెరువులోని కమ్మవారిపల్లెలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి 100 మందికి పైగా రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రోగి ప్రభుత్వ వైద్యసేవలను వినియోగించుకోవాలన్నారు. అనారోగ్యం తో బాధపడే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిని తాగకుండా, కాచి చల్లార్చిన నీటిని తాగాల న్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు మన దరి ని చేరవన్నారు. కమ్మవారిపల్లెలో ఇప్పటివరకు 100 మందికి పైగా రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశామన్నారు. గ్రామాల్లో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్యసేవాలం దిస్తున్నామన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు జ్వరం వచ్చినా లేక అనారోగ్యంగా ఉన్నావైద్యశాలను సంప్రదించి ఉచితంగా రక్త పరీక్షలు, వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతోనే వ్యాధులను అరికట్టవచ్చు




**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 8)**

మండల కేంద్రంలోని అన్ని వీధుల్లో సోమవారం మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. ఎంపీడివో మరియదాసు, ఈఓఆర్డీ అత్మ, సర్పంచ్ ఓబులేసు పర్యవేక్షణలో పంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడివో మరియదాసు మాట్లాడుతూ సీజనల్ జ్వరాలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరవని ఆయన హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ పారిశుధ్య కార్యక్రమాలను ప్రాధాన్యతతో కొనసాగిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్యకరమైన జీవనం కోసం అందరూ సహకరించాలని అధికారులు కోరారు.

## స్పందించిన కంభం వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు



**ప్రభుత్వ వైద్యశాలలోని ఆర్ఓ ప్లాంట్ కు మరమ్మత్తులు**
**వినియోగంలోకి తెచ్చిన కంభం వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు**
**కృతజ్ఞతలు తెలిపిన హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్యులు**

**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 8)**

కంభం ప్రభుత్వ వైద్యశాలలో రోగుల దాహార్తిని తీర్చే ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురై రోగులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న కంభం వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పందించి నంద్యాల నుండి మెకానిక్ ని పిలిపించి ఆర్ఓ ప్లాంట్‌కు మరమ్మత్తులు నిర్వహించి రోగుల దాహార్తిని తీర్చారు. దీంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ శిరీష, డాక్టర్ శివనాయక్, డాక్టర్ ఫణి, కంభం వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, బాబ్జి, వెంకట్, కట్టా రమేష్, శివ, మధు, సయూమ్, తదితరులు పాల్గొన్నారు.



